# విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

శుక్రవారం 17 అక్టోబరు 2025 8 పేజీలు


# 3 నుంచి మున్సిపల్ కార్మికుల సమ్మె

-ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోట మాల్యాద్రి

-మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేత

**విశాలాంధ్ర-గుంటూరు సిటీ:** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఆందోళనలు వేడెక్కుతున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం గుంటూరులోని లాలాపేట హిమనీ సెంటర్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి వినూత్నంగా వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోట మాలాద్రి పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల పట్ల చూపుతున్న నిర్లక్ష్య ధోరణి ఆందోళనకరమని పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాలుగా విధుల్లో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులను ఔట్‌సోర్సింగ్ విధానంలో నియమించాలనే డిమాండ్‌ను ప్రభుత్వం పట్టించుకోవడంలేద న్నారు. అలాగే, 12వ పీఆర్సీ ప్రకటించి 30 శాతం మధ్యంతర భృతి (ఐఆర్) ఇవ్వాలని, పర్మినెంట్ కార్మికుల పెండింగ్ బకాయిలు, డీఏ సత్వరం విడుదల చేయాలని కోరారు. అదేవిధం గా, డైలీవేజ్ కార్మికులను ఔట్‌సోర్సింగ్‌లోకి తీసుకోవడం, మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ పారిశు ద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికుల పదవీ విరమణ వయసును 60 నుండి 62 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మి కుల బ్యాంక్ ఖాతాలను మిగతా 2 లో ...

# అభివృద్ధి పనులు వేగవంతం

-మంత్రి నాదెండ్ల మనోహర్

**విశాలాంధ్ర, తెనాలి :** తెనాలి మున్సిపాలిటీలోని వివిధ విభాగాల అధికారులతో తెనాలి నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్రమంత్రి వర్యులు నాదెండ్ల మనోహర్ గురువారం క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, కాంట్రాక్టర్లకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు, ఇంజనీరింగ్, రెవిన్యూ&,, హెల్త్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించకుంటే

# తగిన బుద్ధిచెప్తాం

**పనుల్లేక అల్లాడుతున్న భవన నిర్మాణ కార్మికులు.. 2వ రోజు సంతకాల సేకరణ**

**విశాలాంధ్ర-విజయవాడ:** భవన నిర్మాణ కార్మికులకు కూటమి ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని, సమస్యలు పరిష్కరించకుంటే రాబోవు రోజుల్లో తగిన బుద్ధిచెబుతారని భవన నిర్మాణ కార్మికులు తీవ్రంగా మండిపడుతున్నారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ విజయవాడ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన సంతకాల సేకరణ గురువారంతో రెండవ రోజుకు చేరుకుంది. నగరంలోని మిగతా 2 లో ...


ప్రమాదాలకు నిలయంగా రోడ్లు 2 లో..

22 నుంచి ఇంద్రకీలాద్రి పై కార్తీక మాసం శోభ 2 లో..

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి 3 లో..

జాబ్ మార్కెట్‌కు అనుగుణంగా నైపుణ్యాలు : కలెక్టర్ 2 లో..


## జీఎస్టీ 2.0తో

# సుస్థిర ఆర్థిక ప్రగతి

రవాణా, ఆతిథ్య రంగాలకు కొత్త ఉత్తేజం : కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విశాలాంధ్ర-విజయవాడ:** జీఎస్టీ 2.0 సంస్కర ణలతో దేశ వ్యాప్తంగా 99 శాతం వస్తువులు, సేవలు పన్ను రహితం కావడం లేదా సున్నా శాతం, 5 శాతం, లేదా 18 శాతం జీఎస్టీ పరిధిలోకి రావడంతో సుస్థిర ఆర్థిక ప్రగతికి దోహదమన్లి కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా గురు వారం రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగం, ది కృష్ణా జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ భాగస్వామ్యంతో ఏర్పాటుచేసిన ఆటోలు, సరుకుల రవాణా వంటి వివిధ పనులకు ఉపయోగించే చిన్న వాహనాల ర్యాలీని కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, జీఎస్టీ జాయింట్ కమిషనర్ ఎస్.ప్రశాంత్ కుమార్, జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎ.మోహన్ తదితరులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మిగతా 2 లో ...

## పెట్టుబడి వ్యయం తగ్గించేలా

# రైతులకు అవగాహన కల్పించాలి

కలెక్టర్ తమీమ్ అన్సారియా

**విశాలాంధ్ర-గుంటూరు సిటీ:** జిల్లాలో వ్యవసాయ, ఉద్యాన, పాడి పరిశ్రమ రంగాల్లో పెట్టుబడి వ్యయం తగ్గించి దిగుబడులు ద్వారా అధిక ఆదాయం సాధించేందుకు అవలంభించాల్సిన పద్ధతులపై రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. గురువారం సాయంత్రం కలక్టరేట్ లోని వీసీ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక, మైక్రో ఇరిగేషన్ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో వ్యవసాయ, ఉద్యాన పంటల సాగు వివరాలు, దిగుబడి, సాగు ప్రోత్సాహానికి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రాయితీల వివరాలను, పంటల వారీగా సాగు పెట్టుబడి, దిగుబడి వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వ్యవసాయ, ఉద్యాన శాఖాధికారులు జిల్లా కలెక్టర్‌కు తెలియజేశారు. అదే విధంగా పశు సంవర్ధక శాఖ ద్వారా పశువులకు అందిస్తున్న పశుగ్రాసం వివరాలు, వైద్య సేవలు, పాడి పరిశ్రమ ద్వారా రైతులు పొందుతున్న ఆదాయ వివరాలను పశు సంవర్ధక శాఖాధికారులు తెలియజేశారు. జిల్లాలో మైక్రో ఇరిగేషన్ ద్వారా రాయితీతో రైతులకు అందించిన స్ప్రింకర్లు, డ్రిప్ యూనిట్ల వివరాలను ఏపీఎంఐపి మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

## 3 నుంచి మున్సిపల్ కార్మికుల సమ్మె

బలవంతంగా యాక్సిస్ బ్యాంక్‌లోకి మార్చే ప్రయత్నాలను నిలిపివేయాలని, ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించి మున్సిపల్ కాలనీలు నిర్మించాలనే డిమాండ్లు కూడా ఆయన ఉటంకించారు. బదిలీ కార్మికులను ఆప్కాస్ లో పూర్తి కాలపు కార్మికులుగా కొనసాగించాలని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ నవంబర్ 3 నుండి రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ సమ్మెను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సమ్మెకు ముందు దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నామని, సమస్యల తీవ్రతను ప్రభుత్వం గుర్తించి తక్షణ చర్యలు తీసుకుంటే సమ్మెను నివారించవచ్చని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు చినబోతుల వెంకటరావు, ఉపాధ్యక్షులు బట్టు సద్గుణ రావు, సహాయ కార్యదర్శి మిర్యాల కోటేశ్వరరావు, పూర్ణ, బాలమ్మ, దుర్గమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించకుంటే తగిన బుద్ధిచెప్తాం

ప్రెజర్‌పేట ఎర్రకట్ట ప్రాంతంలో కార్మిక నాయకుడు పిళ్ళ అప్పారావు అధ్యక్షతన ఈ కార్యక్రమంలో యూనియన్ నగర కార్యదర్శి చీర్ల రామస్వామి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు కూటమి ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందని కాలయాపన చేసే కొద్ది భవన నిర్మాణ కార్మికుల ఆవేశం కట్టలు తెంచుకోకముందే సంక్షేమ బోర్డు పునర్ధరించి సరైననిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. యూనియన్ నగర అధ్యక్షులు బెవర శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత భవన నిర్మాణ కార్మికులు పనులు లేక అల్లాడిపోతున్నరన్నారని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులు ఓట్లు వేయడం వలనే కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చిందని లేకుండా అధికారం దక్కేది కాదని స్పష్టం చేశారు. జాప్యం చేయకుండా సీఎం చంద్రబాబునాయుడు స్పందిచకపోతే కార్మికులు తగిన బుద్ధిచెప్తారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు కోశాధికారి జగుపిళ్ళశ్రీను, డిప్యూటీ కార్యదర్శి చల్లా వెంకటరమణ, ఆర్ ప్రభుదాస్, టి స్వామి నాయుడు, కందులపాలు బి గణేష్, వి శివయ్య, పిశ్రీనివాసరావు, ఆర్ సింహాచలం పాల్గొన్నారు.

## జీఎస్టీ 2..0తో సుస్థిర ఆర్థిక ప్రగతి

కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాకారానికి జీఎస్‌టీ 2.0 సంస్కరణలు తోడ్పడతాయని రవాణా, ఆతిథ్య రంగాల్లో మరింత అభివృద్ధికి వీలవు తుందన్నారు. ప్రయాణికుల రవాణా వాహనాలు, వస్తువుల రవాణా వాహనాలకు 28 శాతం ఉన్న జీఎస్టీ 18 శాతానికి తగ్గిందని వివరించారు. జీఎస్‌టీ 2.0 సంస్కరణలతో కలిగే ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఆర్టీవోలు ఆర్. ప్రవీణ్, కె.వెంకటేశ్వరరావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు వై. నాగేశ్వరరావు, వి.పద్మాకర్, అలీ, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జి. ప్రియదర్శిని, కృష్ణాజిల్లా లారీ ఓనర్ల అసోసియేషన్, విజయవాడ టాక్సీ ఓనర్ల అసోసియేషన్, ఎన్ఏఎంటీఏ అసోసియేషన్, టీఎన్ టీయూసీ అసోసియేషన్ ప్రతినిధులు జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ బాబూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పెట్టుబడి వ్యయం తగ్గించేలా రైతులకు అవగాహన కల్పించాలి

అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ 2025-26 సీజన్ లో వ్యవసాయ, అనుబంధ రంగాలు నిర్దేశిత లక్ష్యాల మేరకు స్పష్టమైన అభివృద్ధి సాధించేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. సమీక్షలో జిల్లా వ్యవసాయ అధికారి అయితా నాగేశ్వర రావు, జిల్లా ఉద్యాన అధికారి రవీంద్ర బాబు, పశు సంవర్ధక శాఖ జెడిఏ సత్యనారాయణ, ఏపీఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ వజ్రశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు కండెక్టర్‌పై మహిళ వీరంగం

**విశాలాంధ్ర -కంచికచర్ల :** కంచికచర్ల మండలం పరిటాల గ్రామానికి చెందిన మహిళ విజయవాడ బస్‌స్టేషన్‌లో జగ్గయ్యపేట డిపోకు చెందిన బస్‌లో పరిటాలకు ప్రయాణం చేస్తోంది. పుట్ పాత్ లో ఉన్న మహిళను లోపలికి రావాలని, ప్రమాదలు జరిగే అవకాశం ఉందని కండక్టర్ కోరాడంతో నన్నే లోపలికి రమ్మంటావా అంటూ కండక్టర్ పై నానావిధాలుగా మాట్లాడుతూ చిందులు వేసింది. కండక్టర్ అయ్యప్ప మాల దీక్ష ధారణలో ఉన్నాడని, కండక్టర్ పై అలా అసభ్య కరంగా మాట్లాడవద్దని పలువురు మహిళలు సూచిస్తున్నప్పటికి ఆ మహిళ వినకపోవడంతో బస్సును పరిటాలలో ఆపకుండా డ్రైవర్ కంచికచర్ల పోలీస్ స్టేషన్ వద్ద నిలిపి, పోలీసులకు కండక్టర్ పిర్యాదు చేసాడు. వేంటనే ఆమహిళ తాను అలా మాట్లాడకుండా ఉండవలసిందని క్షమాపణలు చెప్పడంతో కండక్టర్ పిర్యాదు చేయకుండా వెళ్ళాడు. ఈ విషయంపై ఎస్ఐ ఎటువంటి లిఖిత పూర్వక ఫిర్యాదు అందలేదని తెలిపారు.

# ప్రమాదాలకు నిలయంగా రోడ్లు

- పట్టించుకోని కార్పొరేషన్ పాలక మండలి

-రోడ్లు నిర్మాణాలు తక్షణమే చేపట్టి ప్రమాదాలు నివారించండి : జి కోటేశ్వరరావు డిమాండ్

**విశాలాంధ్ర -విజయవాడ:** నగరంలోని పలు ప్రాంతాల్లో రోడ్లు ప్రమాదాలకు నిలయంగా మారాయని సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు పేర్కొన్నారు. 54వ డివిజన్ వించిపేట గాంధీ బొమ్మ సెంటర్ సమీపంలోని ఆబోతు అప్పన్నవీధి రోడ్డు నిర్మాణం చేపట్టాలని గురువారం డివిజన్ కార్యదర్శి మురుగేషన్ రాము ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జి కోటేశ్వరరావు మాట్లాడుతూ నగరపాలక సంస్థలో అధికారంలో ఉన్న వైసీపీ , రాష్ట్రాన్ని పాలిస్తున్న కూటమి ప్రభుత్వం రెండూ కూడా ప్రజల ఇబ్బందులను పూర్తిగా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. నగర వ్యాప్తంగా రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారిపోయాయని అన్నారు. గుంతలుగా ఉన్న రోడ్లు పై ప్రయాణం చేయాలంటే ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఈ వీధి రోడ్డు నిర్మాణ పనులుకు గత ఏడాది శంకుస్థాపన చేసినప్పటికి పనులు నత్తనడకన నడుస్తున్నాయని అన్నారు. రోడ్డు సరిగా లేకపోవడంంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మెట్లు దిగే సమయంలో పడిపోయి గాయాలు పాలవుతున్నారని అన్నారు. ఈ నిర్లక్ష్యానికి నగర మేయర్ , స్థానిక కార్పొరేటర్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురావడంలో ఎంపీ , ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. దీంతో నగర అభివృద్ధి కుంటి పడిందన్నారు. ఈ సమస్యను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ నిరసనలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడయ్య, పార్టీ నాయకులు మోకా దుర్గారావు, బోరా రామకృష్ణ, పిట్ట అప్పారావు, పేటేటి రాజేష్, హకీం, తదితరులతో పాటు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 22 నుంచి ఇంద్రకీలాద్రి పై కార్తీక మాసం శోభ

**విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్):** ఈనెల 22వతేదీ నుంచి నవంబర్ 20వతేదీన వరకు ఇంద్రకీలాద్రిపై ఉన్న మల్లేశ్వరస్వామి వారి ఆలయంలో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని దుర్గగుడి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ తెలిపారు. గురువారం ఇంద్రకీలాద్రిపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 23వతేదీన గాజుల అలంకారంలో దుర్గమ్మ భక్తులు దర్శించుకుంటారని తెలిపారు. ఈనెల 20వతేదీన దీపావళి సందర్భంగా శ్రీధనలక్ష్మి పూజా, దీపాలంకరణ, బాణాసంచా వెలిగించడం అనంతరం రాత్రి 7గంటల నుంచి అమ్మవారి ప్రధాన ఆలయంతో పాటు ఉపాలయాన్నీ కవాట బంధనం చేస్తున్నట్లు వివరించారు. నంబర్ 1వతేదీ నుంచి దుర్గమ్మ మండల దీక్షాధారణలు ప్రారంభం అవుతాయని తెలిపారు. నవంబర్ 21వతేదీ నుంచి దుర్గమ్మ ఆర్ధమండల దీక్షా ధారణలు ప్రారంభం అవుతాయని వెల్లడించారు. డిసెంబర్ 4న కుశలజ్యోతి ఉత్సవం, డిసెంబర్ 11 నుంచి 15వతేదీ వరకు భవానీ దీక్షల విరమణలు ఉంటాయని వివరించారు. ఐదు రోజుల పాటు భవానీ దీక్షా విరమణలు జరగనున్నాయని చెప్పారు. డిసెంబర్ 15వతేదీన ఉదయం 10గంటలకు మహా పూర్ణాహూతి, భవానీ దీక్ష విరమణలు ముగింపు ఉంటుందని తెలిపారు. భవానీ దీక్షా విరమణలు సందర్భంగా డిసెంబర్ 11వతేదీ నుంచి 15వతేదీ వరకు దేవస్థానంలో జరిగే అన్ని ప్రత్యక్ష, పరోక్ష ఆర్జిత సేవలు నిలిపివేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఇంద్రకీలాద్రి దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానం 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో దుర్గగుడి పాలక మండలి సభ్యులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## బాలికల బంగారు భవితకు బాసటగా నిలుద్దాం

**విశాలాంధ్ర -విజయవాడ:** బాలికలకు సమాన అవకాశాలు కల్పించి వారి బంగారు భవితకు బాసటగా నిలుద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులతో అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, పెయింటింగ్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించగా వీటిలో విజేతలుగా నిలిచిన వారికి గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ అధికారులతో కలిసి పతకాలు, బహుమతులు ప్రదానం చేశారు. బాలికలకు శుభాకాంక్షలు తెలియజేసి.. బాగా చదువుకొని కెరీర్‌లో ఉన్నతంగా ఎదగాలని సూచించారు. డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జిల్లా శిశు సంక్షేమ, సాధికారత అధికారిణి షేక్ రుక్సానా సుల్తానా బేగం, పాల్గొన్నారు.

## మొక్కలు పెంచడం అలవాటుగా మార్చుకోవాలి

**విశాలాంధ్ర, ఉయ్యూరు :** మొక్కలు మన ప్రాణాధారమని ప్రతి వ్యక్తి తన జీవితంలో కనీసం 14 మొక్కలు నాటి పెంచాలని మాజీ పార్లమెంటు సభ్యులు వ్యవసాయ శాఖ మాత్యులు శ్రీ వడ్డే శోభనాద్రి ఈశ్వరరావు అన్నారు ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉయ్యూరు నందు శ్రీ గుళ్ళపల్లి కోటేశ్వరరావుచే పంపిణీ చేయబడిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు ప్రతి విద్యార్థి ఈ దశ నుంచే మొక్కలను పెంచి సంరక్షించాలని సూచించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి వి నాగేశ్వరరావు మాట్లాడుతూ దాదాపు పదివేల రూపాయలు విలువ చేసే మొక్కలను పాఠశాలకు పంపిణీ చేశారని వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్ అకాడమీ విష్ణు సేవా సమితి తరపున మొక్కల పెంపకం, మానవతా విలువలు, పర్యావరణం విశిష్టత తెలియజేస్తూ బ్రోచెరు విడుదల చేశారు.

**NOTICE**

**IN THE COURT OF THE IV ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) ::GUNTUR**

**E.P.No.95/2024 IN O.S.No.211 / 2022**

**Between:**
1. Maddineni Dhruv Kumar, 2. Maddineni Devendra Babu. ... Decree-holders

and

1. Tummula Siva Gangadhar Rao,
2.Tummula Venkata Lakshmi.
...Judgment-debtors

To,
1)Tummala Siva Gangadhar Rao, S/o. Apparao, 2)Tummala Venkala Lakshmi, W/o.Siva Gangadhar Rao, Both are R/o. D.No.8-335, Perecherla(V), Medikonduru Mandal, Guntur District.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు సమన్లు Substituted Service ద్వారా పేపరు ప్రకటనకు ఆర్డరు వేస్తూ, మీ యొక్క హాజరు నిమిత్తం **ది.30-10-2025**వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజున **ఉ॥గం॥10-30ని॥**లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ వకీలు గారి ద్వారా కానీ హాజరై మీకు గల అక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యడల శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

వాయిదా తేది : **30-10-2025.**

**MODUKURI SRINIVASA RAO,**
**Advocate for Petitioner, Sambasivapet, Guntur, Cell No:99853 08414.**

**జనరల్ నోటీసు**

**మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గురజాల వారి కోర్టులో**

**ఐ.పి. నెం. 49/2025**

**బిట్వీన్:**
**ఉప్పుతోళ్ళ నాగరాజు, తండ్రి. వెంకటేశ్వర్లు, నివాస డోర్ నెంబర్ 3-52/1 కంభంపాడు గ్రామం,మాచర్ల(మం), పల్నాడు జిల్లా.**
**...పిటీషనరు**

మరియు

1) ఉప్పతోళ్ల రమణ, భర్త.ఆదినారాయణ, 2)ఉప్పుతోళ్ల రమణ, భర్త.అర్జున్,3)చల్లా దుర్గ, భర్త.వెంకటేశ్వర్లు,4)చల్లా చిన్న వెంకటేశ్వర్లు, తండ్రి. పెద్ద వెంకయ్య.5) చల్లావెంకట గురవయ్య, తండ్రి.వెంకటస్వామి,6)దేవళ్ళ విజయలక్ష్మి, భర్త.యేసు రాజు, 7) చల్లా పెద్ద నరశింహారావు, తండ్రి. రామయ్య, 8)మంజుల దేవి,భర్త.వెంకటేశ్వర్లు, 9)బుడమల ఏడుకొండలు, తండ్రి. గురవయ్య, 10)ఉప్పుతోళ్ల ఆదినారాయణ, తండ్రి.పుల్లయ్య, 11) మున్నా అమరయ్య,తండ్రి. పెద్ద గురువయ్య,12)కంచర్ల కిట్టయ్య, తండ్రి.కోటయ్య, 13)వీర్ల ముత్యాలమ్మ, భర్త.శ్రీను, 14) కాకర్ల పద్మ, భర్త.రాంబాబు,15)చల్లా వెంకమ్మ, భర్త. రామారావు,16) కాకర్ల సీతారావమ్మ, భర్త.నరసింహారావు, 17)కొరుమంచి మల్లేశ్వరరావు, తండ్రి.వెంకటేశ్వర్లు, 18)చల్లా ఆదినారాయణ, తండ్రి. కోటేర్లు, 19)పత్తా కృష్ణ, తండ్రి. కోటయ్య,20) ఉప్పుతోళ్ళ లక్ష్మయ్య, తండ్రి.వెంకటేశ్వర్లు,21) మజ్జిగ నాగేశ్వరరావు, తండ్రి. పాపయ్య, 22)వేముల లక్ష్మీనారాయణ, తండ్రి.ముక్కంటి, 23) బెల్లంకొండ జయమ్మ, భర్త.కోదండ రామయ్య,అందరి నివాసం కంభంపాడు గ్రామం, మాచర్ల మండలం, పల్నాడు జిల్లా, 24) బోనాల అన్నపూర్ణ,భర్త. మారీలు, నివాసం.రఘునాద పాలెం గ్రామం, మఠంపల్లి మండలం, సూర్య పేట జిల్లా, తెలంగాణ,25) ఓర్సు సాగర్ మాత, భర్త.రవి,నివాసం.రఘునాథ పాలెం గ్రామం, మఠంపల్లి మండలం, సూర్య పేట జిల్లా, తెలంగాణ, 26)బత్తుల వెంకమ్మ, భర్త.చెన్నయ్య, నివాసం. మాచర్ల, పల్నాడు జిల్లా. 27) చల్లా శివకుమార్, తండ్రి.అంజయ్య,నివాసం.పొలేపల్లి గ్రామం, దుర్గి మండలం, పల్నాడు జిల్లా,28)గోగుల గోవిందమ్మ, భర్త. ముక్కంటి, నివాసం.మిట్టగుడిపాడు గ్రామం, రెంటచింతల మండలం, పల్నాడు జిల్లా, 29) చల్లా రమణమ్మ,భర్త. వెంకటేశ్వర్లు, నివాసం.మిట్టగుడిపాడు గ్రామం, రెంటచింతల మండలం, పల్నాడు జిల్లా, 30)చల్లా అనిల్, తండ్రి.లింగయ్య, నివాసం.పొలేపల్లి గ్రామం, దుర్గి మండలం, పల్నాడు జిల్లా, 31) ది.అఫీసియల్ రిసీవర్, జిల్లా కోర్టు కాంపౌండ్, గుంటూరు.

....రెస్పాండెంట్లు

పై నెంబరు ఐ.పి.లోని పిటీషనరు తనను ఇన్ సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ దాఖలు చేసిన పిటీషన్‌లో ఎవరికైన ఏవిధమైన అభ్యంతరములు వగైరాలు ఉంటే తెలుపుకొన వలసినదిగా శ్రీ కోర్టువారు జనరల్ నోటీసునిమిత్తం **ది:24-10-2025**కి వాయిదావేసినారు. కావున ఆరోజున **ఉ॥గం॥10:30 ని॥**లకు పైకోర్టు వారిఎదుట స్వయంగా గాని, మీతరపు వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున తీర్మానించబడును.

**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు).**

వాయిదా తేది:**24-10-2025.**

**బక్కా చెన్న కేశవ రావు,చిలమకూరి నాగిరెడ్డి,**
**పిటీషనరు తరపు అడ్వకేట్స్, గురజాల టౌన్,**
**పల్నాడు జిల్లా, సెల్: 98851 34858**

# హెచ్‌డిఎఫ్‌సి బంగారు అభరణలపై రుణాలు : డీఎస్పీ

విశాలాంధ్ర-గుడివాడ : హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ప్రజలకు మరింత చేరువ అయిందుకు బంగారంపై తక్కువ వడ్డీతో ఖాతాదారులకు రుణాలు అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవలని గుడివాడ డివిజనల్ పోలీసు అధికారి దీరజ్ వినీల్ అన్నారు. గురువారం స్థానిక సత్యనారాయణపురంలోని కిన్నెర కాంప్లెక్స్‌లోని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ 2లో తక్కువ వడ్డీకి బంగారు అభరణలపై రుణాలను అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న డియస్‌పి జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ హెచ్‌డిఎఫ్‌సి -2 బ్యాంక్ వ్యాపార, ఇంటి, వాహనాల కొనుగోలుకు రుణాలను అందించడం జరిగిందన్నారు. నేటి నుండి బంగారు వస్తువులపై తక్కువ ధరకు రుణాలు మంజూరు చేస్తుందని, వీటిని ఖాతాదారులు వినియోగించుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొడక్ట్ హెడ్ జె.కించిత్, బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ గుడ్లవల్లేటి మెహన్‌కుమార్, సిబ్బంది గొదవర్తి తేజ, ఖాతాదారులు, పాల్గొన్నారు.

## వెంకటేశ్వరరావు మృతి పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర-ఏ.కొండూరు : తుది శ్వాస వరకు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేసిన సీనియర్ నేత తాతా వెంకటేశ్వరరావు మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని మండల పార్టీ మాజీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గడ్డి కృష్ణారెడ్డి, వసపర్ల డేవిడ్ రాజు, గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడు గోపిరాజు తెలిపారు. ఇటీవల కన్నుమూసిన ఏ.కొండూరు మండలం పోలిశెట్టిపాడుకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత తాతా వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వెంకటేశ్వరరావు కుమారులు నరసింహారావు, విష్ణులను పరామర్శించి, సంతాపం తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పిలుపు మేరకు 1983లో కాంగ్రెస్ పార్టీకి కంచుకోటైన పోలిశెట్టిపాడులో వెంకటేశ్వరరావు తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేశారని గుర్తు చేశారు. సుదీర్ఘకాలం పనిచేసిన వెంకటేశ్వరరావు పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు.

## ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం : గోగం

విశాలాంధ్ర పెదపారుపూడి : ప్రజల కోసం ప్రగతి కోసం పనిచేసే ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని టిడిపి సీనియర్ నేత గోగం రామారావు బుధవారం అన్నారు. టిడిపి ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన ప్పటి నుండి గ్రామంలో మూడు సిసి రోడ్లు నిర్మాణం, అలాగే ఎస్సీ కాలనీ లోపలకు వెళ్లి రోడ్డు మార్గంలో కొద్దిపాటి వంతెన (కల్వర్టు) నిర్మించామని ఒక ప్రకటనలో ఆయన తెలిపారు. గుడివాడ- విజయవాడ ఆర్ అండ్ బి రోడ్డు వద్ద నుండి రెండు ఎస్ సి కాలనీల మీదగా రైల్వే గేటు వరకు మెయిన్ రోడ్డు త్వరలో నిర్మించడానికి ప్రతిపాదనలు తయారు చేసినట్లు గోగం వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు గోవాద రాంబాబు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నా వ్యాఖ్యలు వక్రీకరించారు

**టీడీపీ సీనియర్ నేత వెంకటేశ్వరరావు**

విశాలాంధ్ర, విస్సన్నపేట : టీడీపీ పార్టీకి తాను దూరమైన విషయాన్ని కొందరు వ్యక్తులు, ఒక పత్రిక (విశాలాంధ్ర కాదు) వక్రీకరించటం దుర దృష్టకరమని బుధవారం పార్టీకి రాజీనామా చేసిన సీనియర్ నాయకుడు ఎన్.టి.వెంకటేశ్వరరావు అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత పాలనాతీరు, చేపడుతున్న సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వంపై ప్రజాభిమానాన్ని పెంచుతున్నాయన్నారు. తాను కేవలం స్థానికంగా టీడీపీ పార్టీని అడ్డు పెట్టుకుని చీడపురుగులుగా మారి తనను నష్టపెడుతున్న కొందరు వ్యక్తుల కారణంగా మాత్రమే పార్టీకి దూరమైనట్లు పేర్కొన్నారు. తన నిర్ణయం వెనుక ప్రభుత్వం, టీడీపీ రాష్ట్ర నాయకత్వం, పార్లమెంటు సభ్యుడు, శాసనసభ్యునికి సంబంధించిన ఎటువంటి అంశాలు లేవన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని, పార్టీలకు అతీతంగా తాను నిర్వహించే సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కొనసాగిస్తానని ప్రకటించారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : మున్సిపాలిటీల్లో, నగర పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని స్థానిక సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు విమర్శించారు. ఈ మేరకు గురువారం మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేకుంటే నవంబర్ మూడో తేదీ నుండి సమ్మెలోకి వెళ్తామని, సమ్మె నోటీసును మున్సిపల్ కమిషనర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి సంవత్సరన్నర కాలం గడిచినప్పటికీ కార్మిక సమస్యలను ఏమాత్రం పరిష్కరించలేదని, కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే నవంబర్ 2వ తేదీ వరకు వివిధ రూపాలలో కార్మికులచే నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపారు. దీనికి కూడా ప్రభుత్వం స్పందించకపోతే 3వ తేదీ నుండి సమ్మెలోకి వెళ్తామని వాళ్ళు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రెండు సంవత్సరాలుగా విధుల్లో మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను విధుల్లోకి తీసుకోవాలని, 12వ పీఆర్‌సీని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి మధ్యంతర భృతి 30% ఇవ్వాలని, డైలీ వేజెస్ కార్మికులను అవుట్సోర్సింగ్ లోకి తీసుకోవాలని, పర్మినెంట్ కార్మికులకు పెండింగ్ బకాయిలు సత్వరమే విడుదల చేయాలని, మున్సిపల్ అవుట్సోర్సింగ్,పారిశుధ్య,ఇంజనీరింగ్ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగుల వలె 60 సంవత్సరాల నుండి 62 సంవత్సరాలకు పదవీ విరమణ వయసు పొడిగించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఇంకా దీర్ఘకాలంగా ఉన్న వివిధ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి అంబోజీ శివాజీ, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు, మున్సిపల్ కార్మికులు కుడుముల విజయ్ కుమార్,కొత్తపల్లి బుజ్జి, బుర్రి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు రోజుల్లో టికెట్ చెకింగ్ ఆదాయం 1.22 కోట్లు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్ ) : విజయవాడ డివిజన్ మూడు రోజుల్లో 1.22 కోట్ల టికెట్ చెకింగ్ ఆదాయాన్ని పొందిందని సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ బి. ప్రశాంత కుమార్ తెలిపారు. ఈనెల 13 నుండి 15 వరకు నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో విజయవాడ డివిజన్ అత్యధిక టికెట్ తనిఖీ ఆదాయాన్ని నమోదు చేసిందన్నారు. 17,017 కేసుల నుండి మొత్తం 1.22 కోట్లు సంపాదించింది. డివిజన్‌లో 13న 37.03 లక్షలు,14న రూ. 40.26 లక్షలు,15న అత్యధికంగా 45.03 లక్షలు సంపాదించి డివిజన్ చరిత్రలోనే అత్యధికంగా ఒకే రోజు ఆదాయం ఆర్జించింది.మూడు రోజుల పాటు జరిగిన ఈ డ్రైవ్‌లో, ప్రతిరోజూ 716 మంది టికెట్ చెకింగ్ సిబ్బందిని రైళ్లు,స్టేషన్లలో మోహరించి తనిఖీలు చేయటం జరిగిందన్నారు. ఈ బృందాలు టికెట్ లేకుండా ప్రయాణించినందుకు 7,928 కేసులు, సక్రమంగా ప్రయాణించినందుకు 9,034 కేసులు,బుక్ చేయని సామాను కేసులను నమోదు చేశాయి, వీటికి వరుసగా 72.28 లక్షలు,రూ.49.96 లక్షలు, 0.09 లక్షల జరిమానాలు విధించబడ్డాయి. రైల్వే ప్రయాణంలో క్రమశిక్షణ,న్యాయాన్ని ప్రోత్సహించడంలో టికెట్ చెకింగ్ బృందాలు, వాణిజ్య విభాగం అధికారులు,సిబ్బంది యొక్క అంకితభావం, సమన్వయ పనితీరు ప్రతిబింబిస్తుంది.డివిజనల్ రైల్వే మేనేజర్ మోహిత్ సోనాకియా మాట్లాడుతూ ఈ రికార్డు పనితీరు మా టికెట్ తనిఖీ సిబ్బంది కృషి,అప్రమత్తతకు నిదర్శనం. డివిజన్‌కు కొత్త బెంచ్‌మార్క్‌ను ఏర్పాటు చేసినందుకు ఈ బృందాన్ని అభినందిస్తున్నా అన్నారు. ప్రయాణికులు రైల్వే అధికారులతో సహకరించాలన్నారు.చెల్లుబాటు అయ్యే టిక్కెట్లతోనే ప్రయాణించాలని విజ్ఞప్తి చేశారు. సరైన టిక్కెట్లు లేదా పాస్‌లతో ప్రయాణించాలని అభ్యర్థించారు.టికెట్ లేని ప్రయాణాలపై నిత్యం నిఘాను కొనసాగుతుందన్నారు.

# 'సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్'

**ఏయంవీఐ కేవిఎల్ బాబు**

విశాలాంధ్ర-విజయవాడ: నిరుపేద కుటుంబాలకు సూపర్ జీఎస్టీ ఎంతో లాభదాయకమని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కేవిఎల్ బాబు తెలిపారు. నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ నుండి బెంజ్ సర్కిల్ వరకు సూపర్ జీఎస్టీ పై గురువారం నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడుతూ జీఎస్టీ 2.0తో ప్రతి కుటుంబానికి రూ.15 వేల వరకు ఆదా అవుతుందన్నారు. రోజువారి ఉపయోగించే చాలా వస్తువులపై జీఎస్టీ తగ్గింపు వలన వినియోగదారుడికి తక్కువ ధరకే లభిస్తాయని చెప్పారు.జీఎస్టీ సంస్కరణలు రవాణా, లాజిస్టిక్ రంగానికి మరింత బలాన్ని ఇస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వం మధ్యతరగతి వారిని దృష్టిలో పెట్టుకొని రవాణా వాహనాల కొనుగోలుపై జీఎస్టీ తగ్గించడం జరిగిందన్నారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ , టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలుడు అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): బాలుడు అనుమానాస్పదంగా మృతి చెందాడు. ఈఘటన గురువారం విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. అజిత్‌సింగ్‌నగర్ లూనా సెంటర్‌కు చెందిన యశ్వంత్(15) తల్లితో కలిసి నివాసముంటున్నాడు. స్థానికంగా ప్రైవేట్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. అర్ధరాత్రి బాత్రూమ్ వెళ్లిన బాలుడు ఎంతసేపటికి రాకపోయేసరికి తల్లి బాత్రూమ్ తలుపులు కొట్టింది. ఇంటి యజమాని సహకారంతో తలుపులు తీసి చూడగా ఉరేసుకుని వెలాడుతూ కనిపించాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతికి గల కారణాలు తెలియరాలేదు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం ఆర్టీసీ బస్సు స్టాండ్ వద్ద జాతీయ రహదారిపై గురువారం బైకును లారీ ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందారు. లారీ చక్రాలు బైక్‌నడిపే వ్యక్తి తలపై వెళ్లడంతో అక్కడికక్కడే మృతి. చెందాడు. మృతుడు బాపులపాడు గ్రామానికి చెందిన వ్యక్తి అని తెలిపారు. గన్నవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## టీడీపీ నేత వెంకటేశ్వరరావు కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర-ఏ కొండూరు : ఇటీవల కన్నుమూసిన ఎన్టీఆర్ జిల్లా ఏ.కొండూరు మండలం పోలిశెట్టిపాడుకు చెందిన టీడీపీ సీనియర్ నేత తాతా వెంకటేశ్వరరావు గారి కుటుంబ సభ్యులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ గారు గురువారం పరామర్శించారు. పోలిశెట్టిపాడులోని స్వగృహానికి వెళ్లి వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొన్నారు. వెంకటేశ్వరరావు కుమారులు నరసింహారావు, విష్ణులను పరామర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియ్య, గ్రామ సర్పంచ్ బొల్లెపోగు చిట్టిబాబు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గోగులమూడి రామ్ ప్రసాద్ రెడ్డి, పార్టీ నాయకులు కొప్పుల సౌరి, ఎలియా బాబు, కొమ్ము బాబురావు, వాక నరసింహారావు, బొల్లెపోగు విజయ్, తదితరులు పాల్గొన్నారు.


**మహారాజశ్రీ Iవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు : విజయవాడ**

**I.A. : 1474/24, in O.S. : 2212/2024**

Between :
నాగోతి విజయకృష్ణ ... **Petitoner/ Plaintiff**
**And**
**Medidi Venkata Ganga Bhavani @ Bhavanamma & 3 Others**
... **Respondents/ Defendants**

**To :**
**R1: Medidi Venkata Ganga Bhavani** @ Bhavanamma, W/o Late Siva Rama Krishna
**R2: Medidi Leela Tejaswi,** D/o Late Siva Rama Krishna
**R3: Medidi Sai Tejaswi,** D/o Late Siva Rama Krishna
(R1 to R3 are Residency of Flat No. TF-2, Nava Bharat Apartments "A" Block, New Ayodhya Nagar, Vijayawada-3)

పై నెంబర్ కేసులో శ్రీ కోర్టువారు అనేక పర్యాయములు నోటీసులు పంపినను, **R1 to R3** అయిన మీరు తీసుకొనక కాలయాపన చేస్తూ ఉన్నారు. కావున శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు పై నెంబర్ కేసు పై చూపిన కోర్టులో **దీ. 03-11-2025న తేదీన** వాయిదా అయ్యి ఉన్నది. కావున ఆ రోజున మీరు స్వయంగా కానీ, మీ న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ అక్షేపణలు తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు.

**వాయిదా : 03-11-2025**

**శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు**

**Pattivada Durga Rao, Advocate**
**BRTS Road, Vijayawada-11**
**Cell : 96662 77990**



**మహారాజశ్రీ Iవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు : విజయవాడ**

**O.S. : 2212/2024**

Between :
నాగోతి విజయకృష్ణ ... **Petitoner/ Plaintiff**
**And**
**Medidi Venkata Ganga Bhavani @ Bhavanamma & 3 Others**
... **Respondents/ Defendants**

**To :**
**D1: Medidi Venkata Ganga Bhavani** @ Bhavanamma, W/o Late Siva Rama Krishna
**D2: Medidi Leela Tejaswi,** D/o Late Siva Rama Krishna
**D3: Medidi Sai Tejaswi,** D/o Late Siva Rama Krishna
(D1 to D3 are Residency of Flat No. TF-2, Nava Bharat Apartments "A" Block, New Ayodhya Nagar, Vijayawada-3)

పై నెంబర్ కేసులో శ్రీ కోర్టువారు అనేక పర్యాయములు నోటీసులు పంపినను, **D1 to D3** అయిన మీరు తీసుకొనక కాలయాపన చేస్తూ ఉన్నారు. కావున శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు పై నెంబర్ కేసు పై చూపిన కోర్టులో **దీ. 03-11-2025న తేదీన** వాయిదా అయ్యి ఉన్నది. కావున ఆ రోజున మీరు స్వయంగా కానీ, మీ న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ అక్షేపణలు తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు.

**వాయిదా : 03-11-2025**

**శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు**

**Pattivada Durga Rao, Advocate**
**BRTS Road, Vijayawada-11**
**Cell : 96662 77990**

# జాబ్ మార్కెట్‌కు అనుగుణంగా నైపుణ్యాలు : కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ: ప్రస్తుతం జాబ్ మార్కెట్‌కు అనుగుణంగా యువత నైపుణ్యాలు సమపార్జించాలని అప్పుడే కెరీర్ పరంగా ప్రపంచ వ్యాప్త అవకాశాలను అందిపుచ్చు కోవచ్చని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.గురువారం జిల్లా నైపుణ్యాభివృద్ధి కార్యాలయం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఇగ్నైట్ సెల్‌ను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీ ఎస్ఎస్‌డీసీ) ద్వారా అందిస్తున్న సేవలకు సంబంధించిన వివరాలను, సంస్థ కార్యకలాపాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఏపీ ఎస్ఎస్‌డీసీ ద్వారా ఎప్పటికప్పుడు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలతో పాటు జాబ్ మేళాలను కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రష్యా, జర్మన్, ఖతార్ తదితర దేశాల్లో కూడా వివిధ ఉద్యోగావకాశాలు పొందేందుకు ఆయా భాషల్లో శిక్షణతో పాటు ఉద్యోగాలు పొందేందుకు చేయూతనందిస్తోందన్నారు. ఇలాంటి అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కలెక్టర్ లక్ష్మీశ వెంట జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వెంట సీపాన శ్రీనివాసరావు, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు తదితరులు ఉన్నారు.

## 9 దీపావళి మందుల షాపులకు అనుమతి

విశాలాంధ్ర, కూచిపూడి : దీపావళి సందర్భంగా మొవ్వ మండలంలో ఈనెల19, 20 తేదీల్లో నిర్వహించే 9 బాణాసంచా దుకాణాలకు అనుమతులు అంద జేసినట్లు తహశీల్దార్ కే మస్తాన్ తెలిపారు. ఆ దుకాణాలు ఏర్పాటు చేసే స్థలాలను గురువారం పరిశీలించి ఎంపిక చేసినట్లు వివరించారు. పెదపూడిలోని పెదసనగల్లు రోడ్డులోని పెదపూడి కూచిపూడి వర్తక సంఘ కళ్యాణమండపంలో మూడు దుకాణాలు, నిడుమోలు జెడ్పీ పాఠశాలలో రెండు దుకాణాలు, కోసూరు కోపరేటివ్ సొసైటీలో, కాజ జిల్లా పరిషత్ హై స్కూల్లో ఒక్కొక్క దుకాణం, మొవ్వ కళ్యాణ మండపంలో ఒకటి, కూచిపూడి రోడ్ లో పొలాల దగ్గరలో ఒకటి మంజూరు చేసినట్లు వివరించారు. ఎస్ఐ కేవిన్ విశ్వనాథ్, మొవ్వ ఫైర్ ఆఫీసర్ కె వెంకటేశ్వరరావు, పామర్రు ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, ఎలక్ట్రికల్ ఏఈ రమేష్, ఆర్ ఐ ఏ విజయదుర్గలతోపాటు ఆయా గ్రామాల వీఆర్వోలు లైసెన్సుదారులుపాల్గొని పరిశీలించారు.

### గర్భిణీలకు శ్రీమంతాల పండుగ

విశాలాంధ్ర, మైలవరం : వెల్వడంలో అంగన్వాడి పిడి రుక్సన సుల్తానా బేగం ఆధ్వర్యంలో జాతీయ పోషకాహార మహోత్సవాల్లో భాగంగా గురువారం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాల వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు సూచనలు, వాళ్ళు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ చనుమోలు రాజశేఖర్, దాములూరి గణేష్, పగడాల ఉదయ్ కుమార్, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు..

### వెంట్రప్రగడలో పోషకాహార మాసోత్సవాలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని వెంట్రప్రగడ అంగనవాడి కేంద్రం :2లో పోషకాహార మాసోత్సవాలు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మండల సూపర్వైజర్ మసిముక్కు శివ నాగమణి అధ్యక్షతన గురువారం జరిగింది. టిడిపి మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామ వీధులలో ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాచూరి ప్రభుదాస్ (బుజ్జాలు), అంగనవాడి కార్యకర్తలు, హెల్త్ సిబ్బంది, మహిళా పోలీసులు, తల్లులు, పాల్గొన్నారు.

### ఊబకాయంతో అన్నీ అనర్థాలే

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఊబ కాయంతో ప్రతివ్యక్తికి అనారోగ్య సమ స్యలతో బాధపడు తుంటారు ఐసిడిఎస్ సూపర్వైజర్ బి ఉష అన్నారు. మేడూరు2 అంగన్వాడీ కేంద్రంలో పోషన్ మహ సమవేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ఊబకా యంతో షుగర్ బిపి గుండె జబ్బులు నిద్ర లేమి సమస్యలు అనేకం రోగాలకు దారి తీస్తుందని అందుకే నిత్యం శారీరక శ్రమ మిత ఆహారం అలవాటు చేసుకోవాలని నూనెలు చక్కెర బేకరి ఉత్పత్తులు కూల్ డ్రింక్ లు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదని తెలిపారు.

### నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

విశాలాంధ్ర-విజయవాడ: నగరంలోని సీతారామపురం సర్కిల్ పరిధిలో విద్యుత్ మరమ్మతులు కారణంగా శుక్రవారం ఉదయం 8.15 నుండి 10.15 గంటలు వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఈఈ రవీంద్రబాబు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. దుర్గాఅగ్రహారం కాలువగట్టు, సీతారామపురం వియంసి డ్రైనేజీ పంపు హౌస్, కొత్తవంతెన రోడ్, జనతా ప్రెస్ రోడ్, బోడేపూడి వారి వీధి, కాట్రగడ్డ వారి వీధి, అంకమ్మ తల్లి టెంపుల్ ఏరియా, అయ్యన్నాయుడు వీధి, దాసరి వారి వీధి, సూర్యనారాయణ వీధి, బోయపాటి వారి వీధి విజయా హాస్పిటల్ ఏరియా, జడగం వారి వీధి, వేమూరి వారి వీధి, ఏలూరు రోడ్ ఆంజనేయ స్వామి టెంపుల్ ఏరియా, దోర్నకల్ రోడ్ వీధిరాజు మేడ ఏరియా, గోపరాజు రామచంద్రరావు రోడ్ ప్రాంత ప్రజలు సహకరించాలని కోరారు.

## తీరప్రాంత రక్షణకు కృషిచేసిన నాయకుడు

విశాలాంధ్ర - అవనిగడ్డ : కరకట్టల నిర్మాణం తో దివి తీరానికి రక్షణ కల్పించిన నాయకుడు ఎంవీ కృష్ణారావు అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్ర సాద్ తనయుడు మండలి వెంకట్రామ్ అన్నారు. గురువారం అవనిగడ్డ వంతెన సెంటరులో ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మోపిదేవి మండలం నాగాయతిప్ప గ్రామ కూటమి నాయకులు కృష్ణారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం, మండలి అభిమానుల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ టౌన్ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, మోపిదేవి మండల టీడీపీ, జనసేన అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, పూషడపు రత్నగోపాల్, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, పీఏసీఎస్ అధ్యక్షులు యలవర్తి చిన్నా, యర్రంశెట్టి సుబ్బారావు, ఉప్పాల సురేష్, మైలా హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సీపీఆర్‌పై అవగాహన

విశాలాంధ్ర - అవనిగడ్డ : కార్డియో పల్మనరీ రీసెసిటేషన్ (సీపీఆర్) గురించి విద్యార్థులు అందరూ అవగాహన కలిగి ఉండాలని అవనిగడ్డ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ దొరబాబు అన్నారు. ఈ మేరకు అవనిగడ్డ జూనియర్ కాలేజీలో అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడేందుకు ఉపయోగించే సీపీఆర్ పై వేకనూరు హెల్త్ సూపర్వైజర్ తారక రామారావు ఆధ్వర్యంలో ప్రియాంక అవగాహన కల్పించారు. సీపీఆర్ చేసి ప్రాణాలు కాపడవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాలేజి అధ్యాపకులు నాగరాజు, చంద్రశేఖర్, ఆశా వర్కర్ అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు

## జీవనాడి అంగన్వాడి కేంద్రాలు : సముద్రవేణి

విశాలాంధ్ర-బంటుమిల్లి :- అంగన్వాడి కేంద్రాలు గర్భిణీలకు,బాలింతలకు, ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు జీవనాడి లాంటివని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి ఎం సముద్రవేణి అన్నారు .8 వ రాష్ట్రీయ పోషణ మాసం ముగింపు కార్యక్రమం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి ఎం సముద్రవేణి అధ్వర్యంలో బంటుమిల్లి గ్రామ ఓసి ఎరియ అంగన్వాడి కేంద్రం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా సముద్రవేణి మాట్లాడుతూ గర్భవతులు మొదటి 1000 రోజుల సంరక్షణపై శ్రద్ధ వహించడం అంగన్వాడీ కేంద్రాల లక్ష్యమని అన్నారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ రేవు నాగలక్ష్మీ ,అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణీలు పాల్గొన్నారు.

## నూతన ఉపాధ్యాయులకు సేవా పుస్తకాలు

విశాలాంధ్ర, కూచిపూడి : డీ.ఎస్.సి-2025 ద్వారా ఈనెల13వతేరీఖున కూచిపూడి శ్రీ సిద్దేంద్ర ఓరియంటల్ జిల్లా పరిషత్ హై స్కూల్, చినముత్తేవి, పెదసనగల్లు, నిడుమోలు, కోసూరు, మొవ్వలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో తొలిసారిగా విధులకు హాజరైన వారికి ఏ.పీ. టి.ఎఫ్ నాయకులు ఆయా పాఠశాలలకు వెళ్లి గురువారంసేవాపుస్తకాలు, సర్టిఫికెట్ ఫైల్స్, ఉపాధ్యాయులకు అవసరమైన అన్ని రకాల ఫారాలు సి.ఎల్ ప్యాడ్, ఏ.పి.టి.ఎఫ్. కరపత్రాలు అందజేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు.ఈ.వి. రామారావు, బి కిషోర్ బాబుబందారు మాణిక్యాలరావు, లంకపల్లి శ్రీనివాసరావు ఎండి ఇంతియాజ్, కోటేశ్వరరావు, ఎం శ్రీధర్, జె కవిత, తదితరులు పాల్గొని నూతన ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు.

### నేటి నుంచి ఖరీఫ్ ధాన్యం సేకరణ : జేసీ

విశాలాంధ్ర-విజయవాడ: జిల్లాలోని ఈఖరీఫ్ సీజన్ ధాన్యాన్ని ఈ నెల 17వ తేదీ నుంచి సేకరించడం జరుగుతుందని పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ టీవీ సతీష్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మొత్తం 3,59,733 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు. ఇందులో సుమారు 3,03,154 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని జిల్లా పరిధిలో ఏర్పాటు చేసిన 159 రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయనుందన్నారు. జిల్లాలోని 159 రైతు సేవా కేంద్రాలన్ని అక్టోబర్ 17వ తేదీ శుక్రవారం తిరువూరు మండలం మునకుల్ల సేవా కేంద్రాన్ని జేసీ ఎస్ ఇలక్కియ అధికారికంగా ప్రారంభిస్తారని తెలిపారు.

## పేదలకు వైద్య విద్యను దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్రంలో పేద విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించకుండా దూరం చేసేందుకు కూటమి ప్రభుత్వం పెద్దఎత్తున కుట్రలు చేస్తోందని వైసీపీ ఎన్టీఆర్ జిల్లా వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ అంబటి నాగ రాధాకృష్ణ అన్నారు. నీట్ పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని ధర్నాచౌక్ వద్ద చేపట్టిన నిరాహార దీక్షా శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటీకరణ నిర్ణయంపై తీవ్ర నిరాశ వ్యక్తం చేశారని, ఇది పేద మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులో ఉన్న వైద్య విద్యను ధ్వంసం చేస్తుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి , వైఎస్సార్‌సీపీ తరపున, ఈ పీపీపీ విధానం రద్దు అయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు. మా పాలనా కాలంలో 680 ప్రభుత్వ పీజీ సీట్లు పెంచాం, ఐదు కొత్త వైద్య కళాశాలలు ప్రారంభించాం. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రతీ కుటుంబంతో కలిసి ముందుకు వెళ్తామని తెలిపారు.

### పాఠశాల అభివృద్ధికి నగదు విరాళం

విశాలాంధ్ర, విస్సన్నపేట : తాము చదివిన విద్యాలయాన్ని అభివృద్ధికి తమవంతు సాయంగా పూర్వ విద్యార్థులు నగదు సాయం అందజేశారు. విస్సన్నపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో 1989-90 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు తమవంతు విరాళంగా రూ.లక్ష సేకరించారు. విస్సన్నపేటకు చెందిన నంద మూరి తిరుమలరావు తనవంతుగా మరో రూ.50వేలను సమకూర్చారు. ఈ మొత్తాన్ని గురువారం హెచ్ఎం శోభలత, ఎస్ఎంసీ చైర్మన్ పలగాని వెంకటేశ్వరరావు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు జె.రంగారెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో బృంద సభ్యులు ఆర్‌వి. కృష్ణారావు, పలగాని శరత్‌బాబు, జూలూరు రాంబాబు, కంభంపాటి శ్యాంప్రసాద్, యశోద చంద్రశేఖర్, నాగుబండి కృష్ణారావు, సుంకర సత్యనారాయణ, బి.వి.రత్నం తదితరులు పాల్గొన్నారు.

### తిరుమల వెంకన్నకు కూరగాయల వితరణ

విశాలాంధ్ర, విస్సన్నపేట : టీటీడీ దేవస్థానంలో నిర్వహించే నిత్యాన్నదాన కార్యక్రమానికి విస్సన్నపేటకు చెందిన భక్తులు కూరగాయలను వితరణగా పంపారు. స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపం వద్ద నుంచి టీటీడీ వాహనంలో సుమారు పది టన్నుల కూరగాయలను గురువారం తరలించారు. ఈ వాహనాన్ని కాకతీయ కమ్మ సేవాసమితి విస్సన్నపేట మండల అధ్యక్షుడు చలసాని వెంకటే శ్వరరావు జండా ఊపి తరలించారు. కార్యక్రమంలో కాకతీయ కమ్మ సేవాసమితి జిల్లా సభ్యుడు కర్నాటి శ్రీనివాస చక్రవర్తి, పీఏసీఎస్ అధ్యక్షుడు కంభం పాటి బద్రీనాథ్, స్థానిక ప్రముఖులు కుక్కడపు శ్రీరాములు (శ్రీరాంబాబు), గోళ్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

### ముగిసిన ఎఫ్ ఏ-2 పరీక్షలు

విశాలాంధ్ర, కూచిపూడి : ప్రభుత్వ, ప్రైవేట్.పాఠశాలల్లో ఈనెల 13వ తారీకు నుంచి ప్రారంభమైనఒకటి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకుజరిగే.ఎఫ్ ఏ -2 పరీక్షలు గురువారంతో ముగిశాయి.దీనిలో భాగంగానే మొవ్వ మండలంలోని 9 జిల్లా పరిషత్ హై స్కూల్స్, ఒక ఎయిడెడ్ హై స్కూలు, 46 ఎంపి ఎలిమెంటరీ పాఠశాలలు, రెండు ఎంపి యూపి పాఠశాలలు, 12 ప్రభుత్వంగుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలు కలిపి 70 పాఠశాలల్లో 5356 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు.

## మత్స్యకారులకు నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-తాడేపల్లి : కృష్ణానది వెంబడి వేట చేసుకొని జీవించే మత్స్యకారులకు మంత్రి నారా లోకేష్ ఆసరాగా నిలిచారు. గత రెండు నెలలుగా కృష్ణానదికి వరద ప్రవాహం ఎక్కువగా ఉండటంతో గంగపుత్రులకు వేటకు వెళ్లే అవకాశం లేకపోవడంతో వారి జీవనోపాధికి ఇబ్బ ంది ఏర్పడింది. స్థానిక నాయకుల ద్వారా వారి ఇబ్బందులను తెలుసుకున్న మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో మత్స్యకార కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంచారు. ఆ నిత్యావసర సరుకులను స్థానిక నాయకులు గురువారం మత్స్యకార సొసైటీ కార్యాలయం వద్ద పంపిణీ చేశారు. 300 మత్స్యకార కుటుంబాలకు 6 రకాల నిత్యావసర సరుకులను అందజేశారు. తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు మాట్లాడుతూ మత్స్యకారుల సమస్యను మంత్రి నారాలోకేష్ స్వయంగా గుర్తించి వారికి వేట విరామ సాయం కింద సరుకులు అందించారన్నారు. మత్స్యకారులకు వేట సాయం కింద రూ.20 వేలు కూడా గతంలో సాయం చేశామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మడి సత్యనారాయణ, దారా దాసు, తాడిబోయిన భాస్కర్, దానబోయిన సుందరరావు యాదవ్, పోతాబత్తిన శ్రీనివాసరావు, గాడి సాంబశివరావు, సైక్యం సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి: ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను టీడీపీ నాయకులు గురువారం లబ్ధిదారులకు అంద జేశారు. వీవర్స్‌కాలనీకి చెందిన గోగిరెడ్డి తిరుమల రెడ్డికి రూ.2.30 లక్షలు, బాప్టిస్ట్‌పేటకు చెందిన గోలి వాణికి రూ.60,707లు, లాల్‌బహదూర్‌నగర్‌కు చెందినకుసం రాముకు రూ.40 వేలు, సూర్యనారాయణ నగర్ కు చెందిన పట్టెం లక్ష్మికి రూ.25, 541లు, షరాఫ్‌బజార్‌కు చెందిన చెన్నా శ్యామలకు రూ.40,350లు, టిప్పర్లబజార్‌కు చెందిన దాసరి స్పందనకు రూ.38,795ల విలువైన చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ కందుల నాగార్జున, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మ రావు తదితరులు పాల్గొన్నారు.

## క్వింటా పత్తి రూ.5500

విశాలాంధ్ర-తాడికొండ : ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులు వేసిన పత్తి పంట చేతి కొచ్చింది. ఈ ఏడాది 14,830 ఎకరాలలో రైతులు ప్రతి పంటను సాగు చేస్తున్నారు. కొద్దిరోజులుగా పత్తి తీత ప్రారంభమైంది. కూలీలు ఇప్పటికే పత్తి తీశారు. గ్రామాలలో ప్రైవేటు వ్యక్తులు పత్తిని కొనుగోలు చేస్తున్నారు. పంట నాణ్యతను బట్టి కొనుగోలు చేస్తున్నారు. క్వింటా రూ.5 వేలు నుంచి రూ.5500లు వరకు కొనుగోలు చేస్తున్నారు. సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేయాలని గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు కోరుతున్నారు.

## మాయాబజార్ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే నసీర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : మాయాబజార్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. నియోజకవర్గంలో గురువారం డిప్యూటీ మేయర్ సజీల, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌తో కలిసి గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ మాయాబజార్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మాయాబజార్ ప్రాంతంలో ఉన్న ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం దిశగా అడుగు వేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంతంలో వందల సంఖ్యలో వ్యాపారులు, కార్మికులు పనిచేస్తున్నారని, అయితే ట్రాఫిక్ సమస్య అధికంగా ఉన్నందున ప్రజలు తీవ్రంగా ఇబ్బందులుపడుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి స్థానిక ఆక్రమణలు తొలగించాలని వ్యాపారులను నసీర్ కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చీష్టి, సయ్యద్ అన్సర్, ఎస్‌ఎస్ జాడా, హిదాయతుల్లా, జునేత్, సుభాని, ఫహీముల్లా, ఖాసిం షరీఫ్, కలీం, గఫారి, రసూల్, ఖాజా మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కొండవీడును సందర్శించిన కలెక్టర్

విశాలాంధ్ర-యడ్లపాడు : మండలంలోని కొండవీడు కోట ప్రాంతాన్ని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల గురువారం సందర్శించారు. ఘాట్ రోడ్డుతో పాటు కొండపై ఉన్న చెరువులను పరిశీలించారు. చెరువులో బోటింగ్ నిర్వహించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. కొండవీడు ప్రాంతం ఎంతో చారిత్రకమైనదని, దానిని పర్యాటకంగా అభివృద్ధి చేసే క్రమంలో తాను వివిధ శాఖల అధికారులతో కలిసి సందర్శించినట్లు వెల్లడించారు.

## వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గురువారం స్థానిక కలెక్టర్‌లో గల ఆ సంఘ కార్యాలయం నందు డాక్టర్ శాలిని (డాక్టర్ రామ లింగారెడ్డి మ్యాక్స్ విజన్ ఐ హాస్పిటల్), డాక్టర్ విజయచంద్ర (కాస్వీ డెంటల్ క్లినిక్), డీటీ సాయిబాబా (కోనాక్ దయా గ్నస్టిక్స్) వారి సౌజన్యంతో వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. సంఘం చేసే సేవా కార్యక్రమాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలని, దానికి తను వంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా డీఆర్వో అన్నారు. తదుపరి డీఆర్వో ఆరోగ్య పరీక్షలు చేయించుకొన్నారు. వైద్యులు కంటి, పన్ను, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి సభ్యులకు పలు ఆరోగ్య సూచనలు, చిట్కాలు, సందేహాలనునివృత్తి చేసారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సి.హెచ్. వెంకటేశ్వర్లు, కార్యదర్శి కె.లూర్ద్ రెడ్డి, రాష్ట్ర ట్రెజరర్ పి.నాగరాజు, రాష్ట్ర కారదర్శి సంపత్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఎ.సుబ్బారావు, ఎం.ఎస్.నాగేంద్రం, కె.మురళీ, సంయుక్త కార్యదర్శులు ఐ.సాయిబాబు, పెద మస్తాన్ ఇంకా కార్యవర్గ సభ్యులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల సంఖ్య పెంచుదాం

విశాలాంధ్ర-తెనాలి: ఆడపిల్లల సంఖ్య పెంచుదాం-ఆడ, మగ సమతుల్యాన్ని సాధిద్దాం గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ ప్రక్రియ నిషేధ చట్టం 1994 నిబంధనలను అనుసరించి ప్రజలకు తెలియజేస్తూ సమాజంలో స్త్రీ పురుషులు ఇరువురు సమానమేనని, లింగ వివక్ష ఉండకూడదని నందులపేట పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక అన్నారు. ఈ చట్టం గర్భం ధరించడానికి ముందు గానీ, గర్భం ధరించిన తరువాత గాని పుట్టబోయే బిడ్డ యొక్క లింగ నిర్ధారణను నిరోధిస్తుందన్నారు. సంబంధిత గర్భిణీకి గాని ఆమె బంధువులకు గాని ఏ విధమైన వివరాలను వెల్లడించడం నిషేధమని చెప్పారు. ఎవరైనా లింగ నిర్ధారణ చేసి వెల్లడించినచో చట్ట ప్రకారం జైలుశిక్ష విధించబడునని తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధి కారి అందె బాలచంద్ర మౌళి, చింతల ప్రసన్న, పుష్పలత, మల్లేశ్వర రావు, దీపాల శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## 173 టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సూచనల మేరకు బుధవారం రాత్రి జిల్లా వ్యాప్తంగా పోలీసులు 'ప్రత్యేక డ్రైవ్' నిర్వహించారు. ఈ సందర్భంగా రాత్రి వేళల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ, రోడ్లపై అనవసరంగా తిరుగుతూ ప్రజల భద్రతకు భంగం కలిగించే వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని, 'టౌన్ న్యూసెన్స్ యాక్ట్' ప్రకారం మొత్తం 181 మందిపై 173 కేసులు నమోదు చేసి, వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మద్యం సేవించి రాత్రి వేళల్లో రోడ్లపై తిరగడం వలన గొడవలు, అల్లర్లు, దొంగతనాలు వంటి ఘటనలు సంభవించే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలు రాత్రి సమయాల్లో అనవసరంగా బయటకు రావద్దని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై టౌన్ న్యూసెన్స్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా వ్యాప్తంగా రాత్రి గస్తీ బృందాలను మరింత బలోపేతం చేసి ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి వేళల్లో సంచరిస్తున్న అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి విచారణలు కొనసాగిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్స్ ఉన్నవారు ఏవైనా సంఘటనల్లో పాల్గొంటే, వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. రాత్రి వేళల్లో మీ ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతున్నవారు గానీ, ప్రజా శాంతికి భంగం కలిగించే వారుగానీ కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 నంబర్‌కి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ హామీ ఇచ్చారు.

## ఉపాధ్యాయుడు షరీఫ్‌కు సన్మానం

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల కేంద్రమైన పెదకూరపాడు కాకతీయ విద్యాసంస్థల్లో గణిత ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న షరీఫ్‌కు అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా టీచర్స్ ఎక్సలెన్సీ అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ డెమొక్రటిక్ వారి ఆధ్వర్యంలో శ్రీ కాకతీయ విద్యాసంస్థల్లో గణిత ఉపాధ్యాయుడుగా గత 23 సంవత్సరాలుగా సేవలు అందిస్తూ ఎందరో విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దిన షేక్ మస్తాన్ షరీఫ్‌కి మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు చేతుల మీదుగా అవార్డును అందచేశారు. షరీఫ్‌ను శ్రీ కాకతీయ విద్యాసంస్థల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పుష్పగుచ్ఛాలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ శీలంనేని సాంబశివరావు, సొసైటీ ప్రెసిడెంట్ శీలంనేని ఇందిరాదేవి తదితరులు పాల్గొన్నారు.

## దోమల నియంత్రణకు చర్యలు

విశాలాంధ్ర-పెదకాకాని:మండల కేంద్రమైన పెదకాకానిలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్లపై నీరు నిలిచి వాటిలో దోమలు చేరి ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్న దృష్ట్యా పెదకాకాని సెక్రెటరీ ప్రసాద్ ఆదేశాను సారం ఆ గుంటల్లో ఆయిల్ బాల్స్ వేసి దోమలను నిర్వహించే కార్యక్రమం గురువారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ప్రసాద్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## సీపీఐ నేత అన్నం లక్ష్మయ్య కుటుంబ సభ్యులకు జంగా పరామర్శ

విశాలాంధ్ర- దాచేపల్లి : సీపీఐ నాయకుడు అన్నం లక్ష్మయ్య ఇటీవల మృతి చెందిన విషయం విధితమే. దాంతో టీటీడీ పాలక మండలి సభ్యుడు జంగా కృష్ణమూర్తి బుధవారం రాత్రి దాచేపల్లిలోని ఆయన ఇంటికి వెళ్ళి కుటుంబసభ్యులను పరామర్శించారు. వారందరికీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. తొలుత దివంగత లక్ష్మయ్యకు నివాళులర్పించారు. జంగా వెంట కూటమి శ్రేణులు ఉన్నారు.

## బంగారు పతకం సాధించిన విద్యార్థినికి అభినందనలు

విశాలాంధ్ర-మంగళగిరి : విజేత హైస్కూల్ విద్యార్థిని పరిశ రాధిక రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలలో బంగారు పతకం సాధించడంతో గురువారం పాఠశాల ఆవరణలో ఘనంగా అభినందన సభ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో బాపట్ల జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో తన ప్రతిభను చాటుకుని బంగారు పతకం గెలుచుకున్న మంగళగిరి మం డలం ఆత్మకూరు గ్రామానికి చెందిన పరిశ రాధికను అభినందించారు. మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, విజేతహైస్కూల్ డైరెక్టర్ఎస్.ఉమామహేశ్వరరావు,ప్రధానోపాధ్యాయురాలు, ఎస్.ఇందిరాదేవి, మంగళగిరి విద్యా శాఖాధికారి ఎస్.బాబు, తైక్వాండో కోచ్ దుర్గాప్రసాద్, రాధిక తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. కిరణ్ చంద్ రాధికను సన్మానిస్తూ రూ.5 వేలు ప్రోత్సాహక బహుమతిగా అందజేశారు. ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యతో పాటు క్రీడారంగంలో కూడా విద్యార్థులు ఉన్నతంగా ఉండాలనే ఉద్దేశంతో క్రీడల్లో కూడా ప్రోత్సహిస్తున్నారన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు రాధికను ఘనంగా సన్మానించి అభినందించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రజాదర్బార్

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై శుక్రవారం ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా దర్బార్‌కు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనే యులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరి స్తారని వెల్లడించారు. సమస్యలు ఉన్నవారు నేరుగా చీఫ్ విప్ జీవీని కలిసి సమస్యలు వివరించవచ్చని ఆయన కార్యాలయం ప్రతి నిధులు సూచించారు.

## కొత్త దశను చూపనున్న అభివృద్ధి పనులు

- జీడీసీఎంఎస్ చైర్మన్ వడ్డాణం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రధాని మోదీ సహకారంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని జీడీసీఎంఎస్ చైర్మన్ వడ్డాణం హరిబాబు అన్నారు. ప్రధానమంత్రి మోదీ పర్యటనలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రానికి కొత్త ఆశావాహ దశని తెస్తాయని పేర్కొన్నారు. గురువారం కర్నూలులో నిర్వహించిన 'జీఎస్టీ సంస్కరణల మహాసభ'కు ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారన్నారు. ప్రధాని మోదీ చేతుల మీదుగా జరగబోయే రూ.13,430 కోట్ల పలు అభివృద్ధి పనులు ఆంధ్రప్రదేశ్ ప్రగతికి కొత్త దశను చూపిస్తాయని కొనియాడారు. కేంద్ర సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి వేగవంతం అవుతుందని, జీఎస్టీ సంస్కరణల మహా సభ ద్వారా కేంద్రం, రాష్ట్ర సమన్వయం మరింత బలపడుతుందని స్పష్టంచేశారు. ఈ మహాసభను ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు ఐక్యతతో ప్రజా పండుగగా నిలిపారని ప్రశంసించారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-వినుకొండ: శివయ్య భవన్ ఏఐటీయూసీ ఆఫీసులో గురువారం విలేకరుల సమావేశంలో ఉద్యోగాల్లో నుంచి తీసేసిన కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాస రావు మాట్లాడుతూ గజిటెడ్ ఆఫీసర్లకు అలా ఉంటే ఏ దిక్కు లేక చాలీచాలని జీతంతో పనిచేస్తున్న పరి శుద్ధ కార్మికులకి సంవత్సరాలు పాటు జీతాలు ఇవ్వకపోతే ఎలా గడుస్తాయన్నారు. బీచింగ్ కొట్టా మని, వీధిలైట్లు వేశామని, కరెంట్ బిల్లు కట్టామని సాకులు చూపి పారిశుద్ధ కార్మికుల జీతాలు ఇవ్వట లో నిర్లక్ష్యం చేస్తూ, సర్పంచ్ వీరి సమస్యలు పట్టించుకోకపోతే ఈపూరు సర్పంచి కార్మికులను నోటికి వచ్చిన పదజాలాలతో మాట్లాడుతూ మీరు ఎవరికి అర్జీలు ఇచ్చిన ఎవరికి మీ సమస్యలు చెప్పినా చివరికి మీ సమస్యలు పరిష్కరించాల్సింది నేనేనని ఉన్నఫలంగా మిమ్మలను విధుల్లో నుంచి తొలగిస్తున్నానని, పంచాయతీలో పనిచేస్తున్న కొంతమంది కార్మికులను విధుల్లో నుంచి తొలగించి మీ దిక్కున్న చోట చెప్పుకోపోండి అని చెప్పి కార్మికులను ఉన్నఫలంగా విధుల్లో నుంచి తొలగించటం దుర్మార్గమన్నారు. శాసనసభ్యులుకి, డిప్యూటీ సీఎంకి, కలెక్టర్‌కు, అర్జీలు రూపంలో వినతి పత్రాలు ఇవ్వడం తప్ప, అది ఎంతవరకు కరెక్ట్ అని విధుల్లో తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లో తీసుకోవాలని, అలాగే సంవత్స రాలు పాటు పెండింగ్లో ఉన్న జీతాలు విడుదల చేయాలని, లేని పక్షంలో విధుల్లో నుంచి తొలగించిన కార్మికులతో వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని బూదాల శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ నాయకులు రాచపూడి ఏసుపాదం, సంపెంగుల అబ్రహం రాజు, పచ్చి గొర్ల ఏసు, రాయబారం వందనం, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, కొండ్రముట్ల సుభాని, కొప్పరపు మల్లికార్జున, విధుల్లో నుండి తొలగించిన కార్మికులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలు వెంటనే పరిష్కరించాలి : ఎస్టీయూ

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని ఎస్టీయూ నాయకులు కోరారు. ఈ మేరకు ఎస్టీయూ నాయకులు గురువారం ఎంఈవో బి సత్యనారాయణసింగ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్, మండల పరిషత్ పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సర్వీస్ రిజిస్టర్లను క్రమబద్ధీకరించాలని కోరారు. పెండింగ్ బకాయిలు, సెలవల తాలూకు బిల్లులు, ఎల్ఐసీ బిల్లులు త్వరగా మంజూరు చేయాలని కోరారు. వేసవి సెలవుల్లో చేసిన సంపాదిత సెలవులను సర్వీస్ రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. సింగిల్ టీచర్ స్కూళ్లలో ఉపాధ్యాయులు సెలవు పెట్టినప్పుడు సర్దుబాటు చేయాలన్నారు. డీఎస్సీలో నూతనంగా ఉపాధ్యాయులు క్లస్టర్‌లో వచ్చినందున విద్యార్థుల సంఖ్య ఆధారంగా సర్దుబాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్టీయు పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వరరావు, చిలకలూరిపేట మండల అధ్యక్షులు బొంత రవి,ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, రమణ నాయక్, రాష్ట్ర డైరీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మెప్మా వ్యవస్థలో పారదర్శకతకు

## ప్రాధాన్యం : ఎమ్మెల్యే గళ్లా

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : మెప్మా కార్యాలయాల పనితీరులో పారదర్శకత పూర్తిగా ఉండాలని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి గురువారం పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మెప్మా అధికారులతో సమీక్షా సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సీఈఓ, ప్రతి ఆర్పీతో, ప్రతి ఆర్పీ తమ పరిధిలోని గ్రూపు లతో క్రమం తప్పకుండా మీటింగ్‌లు ఏర్పాటు చేసి, ఆ సమా వేశాల మినిట్స్‌ను నమోదు చేసి సంబంధిత అధికారులకు నివేదించాల్సిన అవసరం ఉందన్నారు. మెప్మా వ్యవస్థలో డేటా పారదర్శకత పూర్తిగా లోపించిందన్నారు. వందల కోట్ల రూపాయల స్కామ్‌లకు సంబంధించిన ఫిర్యాదులు బయటకు వచ్చినా ఇప్పటికీ వ్యవస్థను సరిచేసే ప్రయత్నం జరగలేదన్నారు. బ్యాంకులు, సీఈఓలు, సీఎంఓలు వంటి అన్ని స్థాయిల్లో పార దర్శకత లేకుండా జరిగే అక్రమాల పై కఠిన చర్యలు తీసుకోవా లని స్పష్టం చేశారు. మెప్మా సిబ్బంది ఎవరైనా ప్రజల వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తే లేదా అవినీతి పద్ధతులు అనుసరిస్తే వారి లాగిన్‌లను వెంటనే రద్దు చేయాలని అన్నారు. ప్రతి రుణం మంజూరు, సభ్యులకు పంపిణీ సమయంలో సంబంధిత డివిజన్ ప్రెసిడెంట్లను, ప్రజాప్రతినిధులను పాల్గొనేటట్లు చూడాలని సూచించారు.


### బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు సిటీ, కొత్తపేట, పట్నంబజారు, కొండపల్లి వారి వీధి, డోర్ నెం.23-4-127రు కాపురస్తులు గద్దం నాగేశ్వరరావు గారి కుమారుడు గద్దం మోహనరావు గారి సంజాయిషీ పొందిన యావన్మందికి తెలియజేయునది ఏమనగా-నా క్లయింటు పేరట పేరిట గుంటూరు జిల్లా, (ప్రస్తుతం పల్నాడు జిల్లా, అమరావతి మండలం, ధరణికోట గ్రామ సందలి 242 వదరపు గజములు స్థలము కలదు. సదరుపు నా క్లయింటు పేరిటకు డి.30-10-2014న విక్రయ దస్తావేజు నెం.3311/2014 రుగా అమరావతి సబ్ రిజిష్ట్రారు వారి కార్యాలయంలో రిజిష్టరు కాబడినది. సదరు దస్తావేజునకు లింకు దస్తావేజు అయిన డ.నెం.176/2008 ఒరిజినల్‌ను డి.10-10-2025న నా క్లయింటు తన ఇంటి వద్ద నుండి సమీపంలోని ఫొటోస్టాట్ సెంటర్‌కు జిరాక్సు నిమిత్తం వెళ్లుచుండగా మార్గమధ్యలో పోగొట్టుకున్నారు. సదరు లింకు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల నా క్లయింటుకు అందజేసి తగిన పారితోషికము పొందగలరు.

ఇట్లు: పులివర్తి శ్రీనివాస్, ఎం.ఎ., ఎం.ఎల్., ఎం.ఎల్.ఎం. అడ్వకేట్, చిరునామా: అరండల్‌పేట 6/4వ లైను, గుంటూరు, సెల్: 9885652296


## రోటరీ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరి వీటి జేఎం-ఐవీటీఆర్ డిగ్రీ కాలేజీలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో మంగళ కరము పేరుతో ఈ నెల 14-17 తేదీల్లో నిర్వహిత నాలుగో విడత కార్యక్ర మంలో గురువారం(మూడవ రోజు) 45 మంది దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ చేతులు పంపిణీ చేయబడినట్లు తెలిపారు. రోటరీ క్లబ్ ఉద్యోగులు ప్రగడ రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ రవి ప్రకాష్‌రెడ్డి పాల్గొని కృత్రిమ చేతులు బహుకరించారు. ఆర్‌వీరవి (ఎస్సీ సీ లిమిటెడ్ రిటైర్డ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్), పారే పల్లి నిరంజన్ గుప్తా (సెక్రటరీ), కేవీఎస్ ప్రకాశరావు(ట్రెజరర్), ఇనుమూరి అనిల్ చక్రవర్తి (ప్రాజెక్టు చైర్మన్), జవ్వాది సురేష్ పాల్గొన్నారు.


### దస్తావేజు పోయినది

గుంటూరు జిల్లా, పెదనందిపాడు మండలం, నాగులపాడు పోస్ట్, కట్రపాడు శివారు కాపురస్తులు గద్దె రామారావు గారి కుమారుడు గద్దె అశోక్ కుమార్ (సెల్:7416622750) అను నేను తెలియజేయునది- నా పేరిటకు డి.08-06-2006న కాకుమాను ఎస్‌ఆర్‌ఓ నందు రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు నెం.470/2006 ఒరిజినల్‌ను డి.10-10-2025న నాగులపాడు నుండి పెదనందిపాడుకు వస్తుండగా పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

### CHANGE OF SURNAME

I, Sankuri Aruna Jyothi (Old Name), W/o.Basuvula Venkata Siva Rao, R/o.Flat No.503, Dwaraka Residency, 1st Lane Dwaraka Nagar, Nagaralu, Beside BVR Convention Lane, Gorantla, Guntur, Andhra Pradesh-522034. I have changed my name as Basuvula Aruna Jyothi (New Name), W/o.Basuvula Venkata Siva Rao, Hereafter my Name is Known as Basuvula Aruna Jyothi (New Name), W/o.Basuvula Venkata Siva Rao.

### CHANGE OF NAME & DOB

I, **KANAKAIAH** father of No: 2608331A, Rank: **HAV, MAHENDAR B**, of the MRC records, R/o. D.No.3-96, Gagillapoor, Maddur Mandal, Siddipet District, Telangana - 506367, have changed my name from **KANAKAIAH** to **BASWARAJU KANAKAIAH** and my correct date of birth is **01-01-1962** but not 07-03-1958 vide affidavit dated 16-10-2025 before the Notary. Henceforth I will be called as **BASWARAJU KANAKAIAH (DOB: 01-01-1962)** for all purposes.

### CHANGE OF NAME & DOB

I, **YELLAVVA** mother of No: 2608331A, Rank: **HAV, MAHENDAR B**, of the MRC records, R/o. D.No.3-96, Gagillapoor, Maddur Mandal, Siddipet District, Telangana - 506367, have changed my name from **YELLAVVA** to **BASWARAJU ELLAVVA** and my correct date of birth is **01-01-1968** but not 12-05-1965 vide affidavit dated 16-10-2025 before the Notary. Henceforth I will be called as **BASWARAJU ELLAVVA (DOB: 01-01-1968)** for all purposes.


## కవి కరీముల్లాకు అబ్దుల్ కలాం సేవా పురస్కారం

విశాలాంధ్ర-వినుకొండ: మాచర్ల వివియన్ గార్డెన్స్‌లో వినుకొండ పట్టణానికి చెందిన ప్రసిద్ధ కవి కరీముల్లాకు ఏపిజే అబ్దుల్ కలాం జయంతి సభలో అబ్దుల్ కలాం సేవా పురస్కారం ప్రదానం చేశారు. అబ్దుల్ కలాం సేవా సమితి అధ్యక్షుడు పాషావలి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మద్రాసు యూని వర్సి టీ తెలుగు విభాగం అధిపతి, ప్రొఫెసర్ మాడ భూషి సంపత్ కుమార్ చేతుల మీదుగా కరీము ల్లాను ఘనంగా సత్కరిం చారు. ఇప్పటివరకు ఇరువై ఆరు పుస్తకాలు రాసిన కరీముల్లా కవిగా వినుకొండ వాడైనా కవిత్వంలోగా ప్రపంచం వాడని పలువురు సాహితీవేత్తలచే కొనియాడారు. ఆయన రాసిన పుస్తకాలు పలు విశ్వవిద్యాల యాలలో ఎంఏ తెలుగు విద్యార్థులకు పాఠ్యాంశాలుగా ఉన్నాయి. కరీముల్లా కవిత్వం ఆంగ్లం, కన్నడ, హిందీ, ఒరియా, ఉర్దూ భాషల్లో అనువది ంచబడి విఖ్యాతి పొందాయి. పట్టణానికి చెందిన పలువురు కవులు, కళాకారులు కరీముల్లాను అభినందించారు.

## హిందూ ఫార్మసిలో ఘనంగా అనాటమి దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: స్థానిక హిందూ ఫార్మసి కళాశాలలో 'వరల్డ్ అనాటమి డే-2025 వేడుకలు ఫార్మకాలజీ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనాటమి ఎగ్జిబిషన్‌ను స్కూల్స్, కాలేజ్ విద్యార్థులకు నిర్వహించారు. హ్యూమన్ బాడీ గురించి.. స్పెసిమన్స్, మోడల్, వీడి యోస్ ద్వారా విద్యార్థులకు ఈ ఎగ్జిబిషన్‌లో వివరించారు. చీఫ్ గెస్ట్‌గా విచ్చేసిన విజయవాడ సిద్ధార్థ మెడికల్ కాలేజీ అనాటమి విభాగం ప్రొఫెసర్ అండ్ హెచ్‌ఓడీ డాక్టర్ ఆర్.చిత్ర కళాశాల విద్యార్థులకు 'గ్లోబల్ పర్స్‌పెక్టివ్స్ ఆఫ్ అనాటమి లెర్నింగ్' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. హిస్టరీ అనాటమి, లేటెస్ట్ అనాటమి లెర్నింగ్ టెక్నిక్స్, ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు ఆమె తెలియజేశారు. క్విజ్, డ్రాయింగ్, మోడల్ మేకింగ్ పోటీలు కూడా నిర్వహించారు. కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ డాక్టర్ ఎస్.మధుసూధన రావులు డాక్టర్ చిత్రను శాలువ, మెమెంటోతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం, వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ పి.సీతారామయ్య, డాక్టర్ ఎ.ప్రత్యూష, ఫార్మకాలజీ హెచ్‌ఓడీ శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.


### మహీంద్రా హోమ్ ఫైనాన్స్

కార్పొరేట్ ఆఫీస్: యూనిట్ నెం.203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య కార్పొరేట్ పార్క్, అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్, కుర్లా (పశ్చిమ) ముంబై - 400 070

రీజనల్ కార్యాలయం: మహీంద్రా టవర్స్, పి.కె. కుర్నే చౌక్, వర్లి, ముంబయి, మహారాష్ట్ర-400 018

CIN - U65922MH2007PLC169791

మేము 16-01-2026 వ తేదీ నుండి ఈ క్రింద తెలిపిన బ్రాంచీలు మెర్జి కాబోవుచున్నవని తెలియజేయుచున్నాము

మూసివేయు & మెర్జిచేయు బ్రాంచీలు

| | |
|---|---|
| రేపల్లె: మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఇండియన్ బ్యాంక్ పీఠ, ఇండియన్ బ్రాంక్ ప్రక్కన, రేపల్లె, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522265 | బాపట్ల: మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ రథం బజారు, యాక్సిస్ బ్యాంక్ ఎదురు, బాపట్ల, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522101 |

పైన సూచించిన తేదీ తర్వాత పైన తెలిపిన బ్రాంచీల కార్యకలాపములు నిలిపి వేయబడును. ఖాతాదారులు అందరికి తెలియజేయునది ఏమనగా అన్ని సదుపాయములు అనగా లోన్, ఇయాంఐ చెల్లింపులు మొ॥ వాటి కొరకు పై తెలుపబడిన మెర్జి చేయబడిన బ్రాంచీల యందు సంప్రదించగలరు.

తేది: 17-10-2025 అధీకృత అధికారి, మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

## మీడియా ప్రతినిధులపై దాడిని ఖండించిన ఏపీయూడబ్ల్యూజే

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరులో మీడియా ప్రతినిధులపై జరిగిన దాడిని ఏపీయూడబ్ల్యూజే గుంటూరు జిల్లా, నగర కమిటీలు తీవ్రంగా ఖండిం చాయి. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. విధి నిర్వహణల ఉన్న జర్నలిస్టులపై భౌతిక దాడులు చేయడం హేయమైన చర్యయని అన్నారు. మీడియా ప్రతినిధులపై దాడి చేసిన వారిని గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో జర్నలిస్టులపై ఎలాంటి దాడులు జరగకుండా చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## 19న జరిగే పీపీపీ వ్యతిరేక సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రభుత్వ వైద్య కళాశాలలను పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ)విధానంలోకి మార్చ డాన్ని నిరసిస్తూ ఈ నెల 19న విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య భవన్‌లో ఉదయం 10:30 గంటలకు జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని పౌర సంస్థల ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురు వారం గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో జరిగిన మీడియా సమావేశంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ప్రముఖ వైద్యులు, ఏపీ మెడికోస్ పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు, జనచైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.ధనుంజయ రెడ్డి, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నేత యశ్వంత్, దళిత బహుజన ప్రజాసంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు పాటిబండ్ల కోటేశ్వరరావు పాల్గొని రాష్ట్ర సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలు అత్యున్నత ప్రమాణాలతో కొనసాగుతున్నాయని, ప్రైవేట్ మెడికల్ కళాశాలలు ధనార్జన కేంద్రాలుగా, అత్యల్ప విద్యా ప్రమాణాలతో ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఆసు పత్రులు పేద వర్గాలకు వైద్య సేవలందిస్తుండగా..ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యవ్యయం పెరిగి పేదలుఅప్పుల పాలవు తున్నారని ధ్వజమెత్తారు. వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లా డుతూ ఈ నెల 19న ఆదివారం ఉదయం 10.30 గంట లకు విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య భవన్‌లో జరిగే రాష్ట్ర సదస్సును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పూర్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ పీవీ రమేష్ ప్రారంభిస్తారని, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సీపీఎం రాష్ట్ర కార్య దర్శి వి.శ్రీనివాసరావు, కాంగ్రెస్‌పార్టీ మీడియా కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఎన్.తులసీ రెడ్డి, మాజీమంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావులతో పాటు 50 పౌరసంస్థలు, స్వచ్ఛంద సంస్థల రాష్ట్ర నేతలు పాల్గొం టారని తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది షిఖా సురేష్, సాధు మాల్యాద్రి, నల్లమోతు సాంబశివరావు పాల్గొన్నారు.

## 317 రోజులుగా ఏసీసీ సిమెంట్ కార్మికుల దీక్షలు

విశాలాంధ్ర-తాడేపల్లి : తమకు రావలసిన బకాయిల కోసం ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు గురువారం నాటికి 317వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో సీహెచ్ పిచ్చయ్య, దామవరపు నాగేశ్వరరావు, ముసలా సాంబశివరావు, మల్లె గురవయ్య, బొందలపాటి సూర్యప్రకాష్ కూర్చున్నారు. దీక్షలను నాయకులు కె.స్టీవెన్, ఎన్.సుబ్బారావు, తుపాకుల నాగేశ్వరరావు, ఎం.ఆశీర్వాదం, వై.సాంబశివరావు ప్రారంభించారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించాలి

సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్

విశాలాంధ్ర-వినుకొండ : "శ్రీ భ్రమర జన్నిత్ సిటీ వెంచర్ల"లో నివసిస్తున్న ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న విషయం బయటపడింది. భ్రమరా వెంచర్ యాజమాన్యం అక్కడ నివాస ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ కోరారు. "శ్రీ భ్రమరా జన్నిత్ సిటీ వెంచర్ యాజమాన్యం" రాష్ట్ర వ్యాప్తంగా అనేక పట్టణాలలో వెంచర్లు వేసి ప్రచార బ్రోచర్లు పంపిణీ చేసి ప్రజలకు అనేక కలల సౌధాల గృహాల నిర్మాణాన్ని చేస్తామని అనేక హామీలు గుప్పించి గృహాలు నిర్మించారు. అలాగే పల్నాడు జిల్లా వినుకొండ నుండి మార్కా పురం వెళ్లే రోడ్డులో వినుకొండ మండలం చీకటీగల పాలెం గ్రామపంచాయతీ పరిధిలో వేసిన వెంచర్‌లో కూడా ప్రచార బ్రోచర్లలో అనేక హామీలు గుప్పించి గృహసముదాయాలను నిర్మించారు. ఎక్కువ భాగం గృహ సముదాయాలను అమ్ము కొన్న శ్రీ భ్రమర యాజమాన్యం కోట్ల రూపాయల ఆదాయాన్ని సమకూర్చు కున్న తర్వాత అచటి నివాసగృహాల ప్రజల సమస్యలు పట్టించుకోకుండా వదిలి వేసింది. గృహాలు కొనుగోలు చేసిన ప్రజలు రాత్రిపూట తిరగడానికి ముఖ్యంగా మహిళలు వృద్ధులు, పిల్లలు బయటకు రావడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు విష సర్పాలు విష క్రిములు కీటకాదులతో నిరంతరం భయపడుతున్నారు. అక్కడ నివసిస్తున్న ప్రజల సమస్యలను పూర్తిగా పరిశీలించిన మీదట భ్రమరా వెంచర్ యాజమాన్యం నివాస ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేని యెడల శ్రీ భ్రమర యాజమాన్యం రాష్ట్రవ్యాప్తంగా నిర్మించిన వెంచర్లను పరిశీలించి ఆందోళన చేస్తామని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు పి. వెంకటేశ్వర్లు, ఎస్.కె మస్తాన్,జె. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## లలితా హాస్పిటల్‌లో విజయవంతంగా 'స్ట్రోక్ సర్వైవర్స్ అండ్ కేర్ గివర్స్ మీట్'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 29న 'ప్రపంచ పక్షవాత దినోత్సవం సందర్భంగా ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ (ఐఎస్ఏ)వారు అక్టోబర్ నెలను పక్షవాత అవగాహన మాసంగా జరుపుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం గుంటూరు కొత్తపేటలోని లలిత గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ నందు 'స్ట్రోక్ సర్వైవర్స్ అండ్ కేర్ గివర్స్ మీట్' విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పక్షవాతం నుంచి కోలుకున్న పేషంట్లు, వారి కుటుంబ సభ్యులు కార్యక్రమంలో పాల్గొని తమ అనుభవాలను.. జ్ఞాపకాలను... కోలుకున్న పద్ధతులను పంచుకున్నారు. ప్రత్యేకంగా న్యూరాలజీ విభాగం, ఫిజియోథెరపీ టీం, మెంటల్ హెల్త్ సపోర్ట్ టీం సేవలను కొనియాడారు. అదేవిధంగా పక్షవాతం నుంచి కోలుకున్న తరువాత ఔషధాలు కొనసాగించకపోవటం వల్ల రెండోసారి పక్షవాతం వచ్చిన దుఖకరమైన సంఘటనను..మొదటిసారి పక్షవాతం వచ్చిన తరువాత డాక్టర్ల సూచనలతో కోలుకున్నాను..కానీ కొంతకాలానికి ఆరోగ్యం బాగుంది. అని భావించి మందులు తీసుకోవటం మానేశాను..దాని ఫలితంగా రెండోసారి పక్షవాతం వచ్చింది. మందులు ఏ రోజూ మానొద్దు. అంటూ పేషంట్ తన అనుభవాలను తెలియజేశారు. ఐఎస్ఏ ప్రెసిడెంట్, లలిత హాస్పిటల్ న్యూరాలజి విభాగాధిపతి డాక్టర్ పమిడిముక్కల విజయ 'పక్షవాతం వస్తే సకాలంలో స్పందించండి' అనే ఐఎస్ఎ నినాదాన్ని వివరించారు. స్ట్రోక్ తరువాత జీవితంలో ఎదురయ్యే సామాజిక, ఉద్యోగ, మానసిక, శారీరక, సమస్యలపై అవగాహన కల్పించబడింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ యూ.వీరమ్మ, డాక్టర్ రేష్మ, డాక్టర్ అజ్మానాజ్, సైకియాట్రిస్ట్ డాక్టర్ అజయ్, సైకాలజిస్ట్ డాక్టర్ సరోజ, ఫిజియోథెరపీ, డైటీషియన్, లైఫ్ స్టైల్ కౌన్సిలింగ్ నిపుణులు పాల్గొన్నారు.

## గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు మేడిపండు లాంటిది

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : వైజాగ్‌లో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై కూటమి ప్రభుత్వ ప్రచారం 'మేడిపండు' సామెతను తలపిస్తుందని వైసీపీ రాష్ట్ర వైద్యుల విభాగ అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ ఆరోపించారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటును స్వాగతిస్తూనే దాంతో కలిగే ప్రయోజనంపై కూటమి ప్రభుత్వంకు సరైన స్పష్టత లేదని ఆయన గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రయోజనాన్ని విస్మరించిన కూటమి ప్రభుత్వం మూడు అంశాలపైనే దృష్టి సారించి పయనిస్తుండటం ప్రజలను మోసగించడం పేర్కొన్నారు. వాటిలో ప్రధానంగా వైసీపీ ప్రభుత్వ అభివృద్ధిని తమ ఖాతాలో వేసుకోవటం, ప్రతి ఒక్కటి తామే చేశామనడం, వైసీపీపై బురదజల్లే ప్రయత్నం చేయటం తప్ప మరేమీ లేదన్నారు. వైజాగ్‌లో అధానీ డేటా సెంటర్ ఏర్పాటుకు వైసీపీ ప్రభుత్వం భూమి కేటాయించటం శంకుస్థాపన చేయడం కూడా జరిగిందని గుర్తుచేశారు. రూ. 14634 కోట్లు విలువైన ఒప్పందంతో డేటా సెంటర్ ఏర్పాటు, ఐటీ పార్కులు స్థాపించి 25 వేల మందికి నేరుగా ఉద్యోగ కల్పన జరిగేది. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమమంతా నారా యాడ్స్ పాలసీ లాగా కనిపిస్తుందని ఎద్దేవా చేశారు. ఎయిర్‌టెల్ గ్రూపుల భాగస్వామ్య ప్రస్తావన బహిర్గతమైతే అది వైసీపీ ప్రభుత్వ పనితీరును తెలియజేస్తుందన్న భావనతో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటంటూ ప్రభుత్వంఊదరగొడుతుందని తెలిపారు.

## ఎమ్మెల్యే సొంత నిధులతో శాశ్వత లైటింగ్ ఏర్పాటు

విశాలాంధ్ర-గురజాల : గురజాల ఆర్డీఓ వి.మురళీకృష్ణ ఆధ్వర్యంలో గురువారం కార్తీక మాసం పురస్కరించుకొని పలు అంశాలపై చర్చించి, చర్యల నిమిత్తం ఆదేశించారు. గురజాల మండలం దైద గ్రామంలో కొలువై ఉన్న శ్రీ అమరలింగేశ్వర స్వామి దేవస్థానం, గుత్తికొండ బిలం వద్ద కార్తీక మాసంలో ప్రతి ఆది, సోమవారాలలో మెడికల్ క్యాంపు, పోలీస్, మహిళ పోలీస్ పర్యవేక్షణ, క్యూలైన్ల వద్ద బందోబస్తు ఏర్పాటు, మహిళలకు తగిన వసతులలో భాగంగా ప్రత్యేక గదులు, భక్తులకు శుభ్రమైన తాగునీరు ఏర్పాటు చేయనున్నారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు రెండు దేవస్థానాలకు కార్తీక మాసంలో విద్యుత్ ఏర్పాటు ఆమోదించారని తెలిపారు. అలానే సొంత నిధులతో శాశ్వత లైటింగ్‌కు ఆమోదం జరిగిందన్నారు.కార్యక్రమంలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి బీఎల్ఎన్ జగదీష్, నాగార్జునసాగర్ కుడికాలువ ప్రాజెక్టు చైర్మన్ పులుకూరి కాంతారావు, తహశీల్దార్, ఎంపీడీఓ, దేవాదాయ శాఖ అధికారి, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## క్రెడాయ్ గుంటూరు చాప్టర్ 8వ ప్రాపర్టీ షో-2025 బ్రోచర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు ఎంజీ ఇన్నర్ రింగ్ రోడ్డులోని శ్రీ కన్వెన్షన్‌లో క్రెడాయ్ గుంటూరు చాప్టర్ 8వ ప్రాపర్టీ షో 2025 బ్రోచర్‌ను ఆంధ్రప్రదేశ్ రెరా చైర్మన్ ఆరే శివారెడ్డి, మెంబర్ దామచర్ల శ్రీనివాసరావు, ది గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ బోనబోయిన శ్రీనివాసరావు, క్రెడాయ్ ఆంధ్రప్రదేశ్ మాజీ చైర్మన్ ఆళ్ళ శివారెడ్డిలు గురువారం ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆరే శివారెడ్డి మాట్లాడుతూ సామాన్య, మధ్యతరగతి కుటుంబానికి తమ సొంతింటి కలను నెరవేర్చుకోవడానికి డిసెంబర్ 12, 13, 14 తేదీలలో ప్రాపర్టీ షో నిర్వహించడం జరుగుతుందన్నారు. దామచర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ రెరా నియమ నిబంధనలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఏదైనా ఇబ్బందులు ఉంటే తనను సంప్రదిస్తే తగిన సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. బోనబోయిన శ్రీనివాసరావు మాట్లా డుతూ రెరాలో 1000 గజాలలోపు అపార్ట్‌మెంట్‌లు నిర్మించే బిల్డర్లకు రేరా రిజిస్ట్రేషన్ అవసరం లేకుండా చేయాలని కోరారు. క్రెడాయ్ ఆంధ్రప్రదేశ్ జాయింట్ సెక్రటరీ, ప్రాపర్టీ షో కన్వీనర్ టి.వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాపర్టీ షోలో నాణ్యమైన అపార్ట్‌మెంట్లు, స్థలాలు, బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్‌కు సంబం ధించిన ఇతర గృహోపకరణాలకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, నగర పౌరులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్ర మంలో గుంటూరు చాప్టర్ చైర్మన్ ఆరుమళ్ళ సతీష్‌రెడ్డి, ప్రెసిడెంట్ మామిడి రాము, సెక్రటరీ మెట్టు సాంబశివారెడ్డి, ట్రెజరర్ ఏవీ నాగార్జున రెడ్డి పాల్గొన్నారు.

## గిరిజన గురుకులాల్లో వసతులు మెరుగుపరచాలి

గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనునాయక్

విశాలాంధ్ర-చిలకలూరిపేట: గిరిజన గురుకులాల్లో వసతుల మెరుగుకు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి చిత్తశుద్ధితో కృషిచేయాలని సీపీఐ అనుబంధ గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి శ్రీనునాయక్ కోరారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో గురువారం విలేకర్ల సమావే శంలో మాట్లాడుతూ గిరిజన వసతి గృహాల్లో పరిస్థితులు దారుణంగా ఉన్నా యని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్నటువంటి గిరిజన గురుకులాలు, వసతి గృహాలను గిరిజన సంక్షేమ శాఖమంత్రి గుమ్మిడి సంధ్యారాణి సందర్శించాలని కోరారు. గిరిజన పాఠశాలల భవనాలకు నిధులు ఎందుకు కేటాయించటం లేదో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మన్యం జిల్లాలోని కురు పాంలో అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థు లను పరామర్శించిన గిరిజనశాఖ మంత్రి మరుగుదొడ్ల వలన రోగాలు వ్యాపిస్తున్నా యని చెప్పడం పరిస్థితులకు అద్దం పట్టిందన్నారు. ఇప్పటికైనా తగు చర్యలు చేపట్టి గిరిజన గురుకులాలు, వసతి గృహాల్లో సౌకర్యాలు మెరుగుపర్చాలని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో మంత్రిపదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## 4 వేల మందికి అన్నదానం

విశాలాంధ్ర-తాడేపల్లి : సయ్యద్ బాబు సుభాని గంధ మహోత్సవం సందర్భంగా గ్యార్మీ జంట ఊరేగింపు కార్యక్రమాన్ని పూర్తిచేసుకుని ఎంటీఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం మసీదు సెంటర్‌లో ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో టీడీపీ తెలుగు యువత నాయకులు షేక్ నాగూర్ వలి ఆధ్వర్యంలో గురు వారం 4000 మందికి అన్నదానం నిర్వహించారు. ముందుగా అన్నదాన కార్యక్రమాన్ని వడ్డేశ్వరం టీడీపీ సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదన్‌రావు ప్రారంభించారు. మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, వడ్డేశ్వరం గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు, చిలక శ్రీనివాసరావు, షేక్ జాకీర్, షేక్ గౌస్, పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు నిబంధనలు సడలించాలి

జమలయ్య, జగన్నాథం డిమాండ్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: పత్తి కొనుగోలు నిబంధనలు సడలించాలని, డాక్టర్ స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం క్వింటాకు రూ.10,073 ధర ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి పీవీ జగన్నాథం డిమాండ్ చేశారు. వ్యాపారస్తులు సిండికేట్‌గా మారి కేంద్రం ప్రకటించిన మద్దతు ధరలు దక్కనివ్వడం లేదన్నారు. క్వింటా పత్తికి రూ.5వేల లోపు చెల్లిస్తూ రైతుల శ్రమను దోచుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని, మద్దతు ధర రూ.7,710కే కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. స్థానిక మల్లయ్య లింగం భవన్‌లోగల రైతు సంఘం కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో జమలయ్య, జగన్నాథం మాట్లాడారు. సీసీఐ ద్వారా కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు నష్టపోతున్నారని అన్నారు. పత్తి రైతులకు పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదని, తక్కువ ధరకు పంట కొనుగోలు చేసి రైతుల ఆదాయాన్ని వ్యాపారులు కొల్లగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తేమ శాతం ఎక్కువ ఉందని, గుడ్డి పత్తి వస్తుందని, నాణ్యత లేదని సాకులు చెప్పి ధర తగ్గిస్తున్నారని అన్నారు. కర్నూలు జిల్లా ఆదోని మార్కెట్‌కు పత్తికొండ మంత్రాలయం, కోడుమూరు, గుంతకల్లు, గుత్తి, ఎమ్మిగనూరు తదితర ప్రాంతాల నుంచి పత్తిని రైతులు పది రోజులుగా తెస్తున్నారని, కొనుగోలు కేంద్రం లేక నష్టపోతున్నారని అన్నారు. సాగు పెట్టుబడి కూడా రావడంలేదన్నారు. ఎకరానికి రూ. 20వేలకు పైగా కౌలు చెల్లించి... రూ.50 వేలు పెట్టుబడి పెట్టి పత్తి సాగుచేస్తే కన్నీళ్లే మిగులుతున్నాయని నేతలు ఆవేదన వ్యక్తంచేశారు. సమీక్షలు, సమావేశాలతో సరిపుచ్చకుండా పత్తి కొనుగోలుపై దృష్టి పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## 23లోపు అనధికార లే అవుట్స్, ప్లాట్స్‌ని ఎల్ఆర్ఎస్‌లో దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలోని అనధికార లే అవుట్స్, ప్లాట్స్ ని ఈ నెల 23వ తేదీ లోపు లేఅవుట్ రెగ్యులేషన్ స్కీం(ఎల్ఆర్ఎస్)లో దరఖాస్తు చేసు కోవాలని, చేసుకోని వాటిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుం టామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. గురువారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో పట్టణ ప్రణాళిక అధికారులు, కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వార్డ్ సచివాలయం పరిధిలోని అనధికార లే అవుట్స్ ఎల్ఆర్ఎస్ కి దరఖాస్తు చేసుకునేలా ప్లానింగ్ కార్యదర్శి వారికి తెలియ చేయాలని, అందిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పెండిం గ్ లో ఉంచకుండా ఫార్వార్డ్ చేయాలన్నారు. 23వ తేదీ తర్వాత డిప్యూటీ కమిషనర్లతో ప్రత్యేక తనిఖీలు చేపడతామని, అందులో అనధికార లే అవుట్స్ గుర్తిస్తే సంబందిత ప్లానింగ్ కార్యదర్శి, టిపిబిఒలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సచివాల యం పరిధిలో అనధికార నిర్మాణాలను లిస్టు సిద్దం చేసుకొని, వాటికి నిర్దేశిత గడువు మేరకు నోటీసులు ఇవ్వాలని, గడువు అనంతరం కూల్చి వేయడానికి సిద్దంగా ఉండాలన్నారు. బిపిఎస్ చట్టం పరిధిలోకి వచ్చే వాటి లిస్టు వేరుగా చేసి, గైడ్ లైన్స్ వచ్చిన అనంతరం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ స్థలాల్లో, డ్రెన్లు, రోడ్ల ఆక్రమణలు చేస్తుంటే కార్యదర్శులు, అధికారులు నిర్లక్ష్యంగా ఉండటం సరికాదని, అందుకు భాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. క్షేత్రస్థాయిలో విధులకు ఆటంకం కల్గించే వారిపై పోలీసు కేసులు నమోదు చేయాలన్నారు. అలాగే ప్లానింగ్ కార్యదర్శులు అనధికార సెలవులు తీసుకోకూడదని, అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని సిటీ ప్లానర్ ని ఆదేశించారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ రాంబాబు, డిసిపి సూరజ్ కుమార్, ఏసిపిలు, టిపిఎస్ లు, టిపిబిఒలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీపై 19 వరకు ఎగ్జిబిషన్ కమ్ సేల్ : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ గుంటూరు ఉత్సవ్ ను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, డిప్యూటీ మేయర్ షేక్ సజీలతో కలిసి గురువారం ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీ వరకు గుంటూరు జిల్లా ఉత్సవ్ జరుగుతుందన్నారు. జీఎస్టీ తగ్గింపుపై ప్రజలకు అవగాహన కల్పించాలని ముఖ్య మంత్రి నిర్ణయించడం సంతోషదాయకం అన్నారు. మన రాష్ట్రంలో మాత్రమే అవగాహన కార్యక్రమాలు జరగడం శుభదాయకం అన్నారు. సచివాలయ స్థాయి నుంచి కార్యక్రమాలు జరిగాయన్నారు. రైతు సేవా కేంద్రాలు, పాఠశాలలు, వైద్య కేంద్రాలు తదితర అన్ని శాఖల క్షేత్ర స్థాయిలో నిర్వహించామన్నారు. జి.ఎస్.టి తగ్గింపుతో అన్ని వర్గాలకు గొప్ప ఊరట లభించిందని చెప్పారు. నిత్యావసర వస్తువులు, ఆహారం, మందులు, విద్యా, స్టేషనరీ, బట్టలు, క్రీడా వస్తువులు, మహిళలు, పిల్లలు, రవాణా అంశాలకు సంబంధించి జీఎస్టి తగ్గింపు వల్ల ప్రయోజనం కలుగుతుందన్నారు. ప్రతి కుటుంబానికి నెలకు 2 వేల నుండి 10 వేల రూపాయల వరకు ఆదా అవుతుందన్నారు. ధరలు తగ్గలేదని పిర్యాదులు రాకూడదని వ్యాపార వర్గాలకు సూచించారు. పిర్యాదులు స్వీకరణకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. డిప్యూటీ మేయర్ షేక్ సజీల మాట్లాడుతూ జి.ఎస్.టి తగ్గింపు గొప్ప ఊరట అన్నారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివా సులు, జీఎస్టీ జాయింట్ కమిషనర్ బి.గీతా మాధురి మాట్లాడారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమ ంలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబు లేసు, జీఎస్టి సహాయ కమిషనర్ లు ఆర్.అనసూయ, మల్లి ఖార్జునరావు, కార్పొరేటర్ సమత, మెప్మ ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కె విజయ లక్ష్మి, ఎ.సి కళాశాల ప్రిన్సిపాల్ మోజెస్ పాల్గొన్నారు.

## మిర్చియార్డుకు సందర్శించిన కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు మిర్చి యార్డులో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో కలిసి గురువారం పర్యటించారు. మిర్చి యార్డులో కార్యకలాపాలు పరిశీలించారు. రైతు నుండి ఎగుమతిదారు వరకు జరిగే ప్రక్రియను స్వయంగా తనిఖీ చేశారు. రైతుల శ్రేయస్సుకు సహకరించి కార్యకలాపాలు నిర్వహించాలని సూచించారు. బిడ్డింగ్ రూమ్‌ను పరిశీలించారు. మిర్చి యార్డులో కార్యకలాపాలను మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ చౌదరి, యార్డు ఇన్ ఛార్జ్ సుబ్రహ్మణ్యం, వ్యాపారులు వివరించారు. మిర్చి యార్డులో రైతులు స్వయంగా విక్రయం చడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి కార్యకలాపాలు ప్రారంభం అవుతాయని అన్నారు. 415 మంది ట్రేడర్లు ఉన్నారని తెలిపారు. మార్కెట్ ధరకు అనుగుణంగా ఎగుమతి ధరలు ఉంటాయని వివరించారు. పంట కాలంలో రెండు లక్షల బస్తాల వరకు సరుకు వస్తుందని, మిగిలిన కాలంలో ఏబై వేల బస్తాల వరకు వస్తాయని చెప్పారు. చైనా, థాయిలాండ్, కొలంబో, ఇండోనేసియా, మలేసియా తదితర దేశాలకు ఎక్కువగా ఎగుమతులు జరుగుతాయన్నారు. తేజ రకం ఎగుమతుల్లో ప్రధానమైనది పేర్కొన్నారు. 334, 341 రకం స్థానిక వినియోగానికి ఉపయోగిస్తారని తెలిపారు. గత ఏడాది దిగుబడులు ఎక్కువగా ఉండటం, నాణ్యత కొంత మేర తక్కువగా ఉండటం వలన ధరలు తక్కువగా ఉన్నాయని వివరించారు. యార్డు ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఏ.చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్టళ్లు-గురుకులాల పర్యవేక్షణపై బీసీ సంఘం ఆరా

విశాలాంధ్ర-మంగళగిరి : ప్రభుత్వ హాస్టళ్లు, గురుకుల, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు అస్వస్థతకు గురవడం, మరణించడం వంటి ఘటనలు ఆందోళనకరమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్య క్షుడు కేసన శంకరరావు తెలిపారు. హాస్టళ్ల నిర్వహణ, పర్యవేక్షణపై అన్ని జిల్లా కమిటీలు సమగ్ర నివేదికలు రాష్ట్ర కార్యాలయానికి పంపాలని సూచించారు. మౌలిక వసతులు, పోషకాహారం, పుస్త కాలు, యూనిఫాంల కొరత, కలుషిత ఆహారం-నీటి వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురవుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి జిల్లాలో ఐదుగురు సభ్యులతో పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేసి నివేదికలు సేకరించాలని, అద్దె భవనాల బదులు ప్రభుత్వ భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర యువజన అధ్యక్షుడు పోరేపల్లి మహేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ శివరాం బాబాజీ, రాష్ట్ర నాయకులు అడపా శ్రీనివాసరావు, మంగళగిరి నియోజకవర్గ యువజన అధ్యక్షుడు ఆలా శివాజీ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్‌పై శిక్షణ

విశాలాంధ్ర-అమరావతి : మూడో రోజు థీమ్ 5, క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు కార్యక్రమంపై గురువారం అమరావతి మండలంలోని పంచాయతీ కార్యదర్శులకి, అలాగే డిజిటల్ అసిస్టెంట్స్‌కి, అమరావతి మండలంలోని గ్రామ సర్పంచ్‌లకు, ఉపసర్పంచ్‌లకు మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమాలు జరిగాయి. శిక్షణ తరగతులకు ముఖ్యఅతిధిగా స్థానిక ఎంపీడీఓ టి.పార్వతి పాల్గొని వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. పలు సెక్టార్‌లలో ఉన్న ఉన్నతాధికారులు, అనధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మహానాడులో దొంగతనం

విశాలాంధ్ర-తాడేపల్లి : మహానాడులోని పల్లంట్ల రామచంద్రరావు ఇంట్లో బుధవారం తెల్లవారుజామున దొంగలు పడ్డారు. తలుపులు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించిన దొంగలు బీరువాలో ఉన్న కిలో వెండి, రూ.40 వేల నగదు, 5 గ్రాముల బంగారం ఎత్తుకెళ్లారు. శుభకార్యం కోసం ఇంటికి తాళం వేసి అందరూ విశాఖపట్నం వెళ్ళిన సందర్భంగా ఈ దొంగతనం జరిగింది. బాధితులు తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వేలిముద్రలు సేకరించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## టాస్క్ ఫోర్స్ బృందం దాడులు

– కేజి గంజాయి స్వాధీనం... నలుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు జిల్లాలో చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్మూలనే లక్ష్యంగా ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగినదని, ఇక నుంచి టాస్క్ ఫోర్స్ బృందం వారిచే నిరంతర దాడులు నిర్వహించడం జరుగు తుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ బృందానికి రాబడిన సమాచారం ప్రకారం గురువారం తెల్లవారుజామున 2 గంటలకు నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని పుత్తూరు శివారు వెంచర్‌లో పేకాట ఆడుతున్న వారిపై ఆకస్మిక దాడి నిర్వహించి నలుగురు పేకాట రాయుళ్లను, మూడు సెల్ ఫోన్లు, మూడు ద్విచక్ర వాహనాలు, రూ.8,400ల నగదును సీజ్ చేసి, పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగింద న్నారు. అదేవిధంగా పెదకాకాని పోలీస్‌స్టేషన్ పరిధిలోని పంజాబీ దాబా వద్ద గంజాయి అక్రమ సరఫరా అవుతుందని రాబడిన సమాచారం మేరకు ఆకస్మిక దాడి నిర్వహించి, గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి సుమారు 1 కిలో గంజాయి, 3 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగిందని తెలిపారు.

## శుభ్రపడిన విడిది మండపం

విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర-పెదకూరపాడు : అసాంఘిక కార్యకలాపా లకు అడ్డగా మారిన విడిది మండపం అనే పేరుతో ఈ నెల 11వ తేదీన విశాలాంధ్ర దినపత్రికలో వెలువడిన కథనానికి ఎండోమెంట్ ఈవో సత్యనారాయణరెడ్డి స్పందించారు. గురువారం మధ్యాహ్నం తమ సిబ్బందితో కలిసి పూజ నిర్వహించి మండపం శుభ్రపరిచారు. పరిసర ప్రాంత ప్రజలు విడిది మండపం శుభ్రపరచడంతో ఆనందం వ్యక్తపరిచారు. ఎండోమెంట్ ఆధ్వర్యంలో ఉన్న ప్రాంగణాన్ని చుట్టూ ఫినిషింగ్ ఏర్పాటు చేసి తమ ఆధీనంలో ఉంచుతామని చెప్పారు.

## జీతాలు వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న శానిటరీ కార్మికులకు పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు ప్రభుత్వ అధికారులను కోరారు. గురువారం తాడేపల్లి తహశీల్దార్ డి.సీతారామయ్యకు వినతిపత్రం అందజేశారు. మార్తమ్మ, టి.లక్ష్మి, అమీర్, సుధారాణి, ఈశ్వరమ్మ, ప్రసన్న, సుధా, నవనీతం, శోభారాణి, రెడ్డి నాగలక్ష్మి, సుజాత, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## మనిషిని కేంద్ర బిందువుగా చేసిన మతం బౌద్ధం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దేవునికి బదులుగా మనిషిని కేంద్ర బిందువుగా చేసిన మతం బౌద్ధ మతమని బౌద్ధ ధర్మంపై జరిగిన చర్చలో వక్తలు అభిప్రాయపడ్డారు. అంధ విశ్వాసాలు, ఆచారాలకు బదులుగా హేతుబద్ధత, నైతికత, శాస్త్రీయ సూత్రాలపై ఆధారపడిన మతం బౌద్ధమని భావించే ఆ రోజుల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బౌద్ధ మతాన్ని స్వీకరించాడన్నారు. అరండల్ పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో అంబేద్కర్ బౌద్ధ మతం స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకొని 'సమానత్వం,సోదర భావాన్ని ప్రబోధించే బౌద్ధం' అన్న అంశంపై చర్చ నిర్వహించారు. విశ్రాంత ప్రిన్సిపల్ ముప్పాళ్ళ వివిన్ ప్రసాదరావు మాట్లాడుతూ బౌద్ధమతం కుల వ్యవస్థను వ్యతిరేకిస్తుందని, రాజులు, ధనవంతులు, పేదలు అందరూ కుల భేదాలు లేకుండా బౌద్ధ సంఘంలో సభ్యులుగా ఉంటారన్నారు. ఆర్.వి సింగరయ్య, సీనియర్ సిటిజన్స్‌నాయకులు ఆర్.వెంకటరత్నం,పి.జనార్ధనరావు ప్రసంగించారు.

## ఆర్.ఎస్.ఎస్. విజయదశమి మహోత్సవం

విశాలాంధ్ర-కూచిపూడి : రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ శత జయంతి వేడుకల నిర్వహణలో భాగంగా మొవ్వ మండలం కూచిపూడి శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం రాత్రి చల్లపల్లి ఖండ ఆధ్వర్యంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘసమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్నిస్వయంసేవక్ నాగసాయిఅనంతరామ్ పర్యవేక్షించగా బిజెపి బీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ పోలనఅశోక్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోనేపూడి శివరామయ్య, భజరంగ్ దళ్ జిల్లా ప్రముఖ మహంకాళి శ్రీరామ్ శర్మ దత్తు ముఖ్యభూమిక వహించగా ఎస్ ఎస్ ఆర్ ఆంజనేయులు తదితరులు పాల్గొని శతజయంతివేడుకల సందర్భంగా నిర్వహించిన సమావేశ ప్రాముఖ్యతను వివరించారు.

## అబాకస్ మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో కొమ్మారెడ్డి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-బంటుమిల్లి :- అబాకస్ మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ లో కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడం ఆనందదాయకమని కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ గురువారం పత్రికాముఖంగా తెలిపారు. స్థానిక కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ ఆవరణలో బుధవారము మెమోరీ మాథ్స్ అకాడమి, హైదరాబాద్ వారు 1 నుండి 5 తరగతుల విద్యార్థులకు అబాకస్ మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది.ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన 62 మంది విద్యార్థులకు తరగతులలోని సెక్షన్ల వారీగా ప్రథమ,ద్వితీయ బహుమతులను విద్యార్థులకు స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ అందించడం జరిగింది.ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మాట్లాడుతూ అబాకస్ ట్రైనింగ్ విద్యార్థులకు మ్యాథ్స్ ను సులువుగా నేర్చుకోవడానికి ఉపయోగపడడమే కాకుండా, గణితం పట్ల భయాన్ని పోగొట్టి విద్యార్థులకు గణితం పై ఆసక్తిని పెంచడానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు.అనంతరం విజేతలుగా నిలిచిన విద్యార్థులను స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ స్కూల్ సెక్రెటరీ మరియు కరెస్పాండెంట్ కె.యస్.వి.జి.శోభ, డైరెక్టర్ కొమ్మారెడ్డి చైతన్య, వైస్ ప్రిన్సిపాల్ కొమ్మారెడ్డి హరణి,స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎన్. శ్రీనివాసరావు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పలువురు తల్లిదండ్రులు, విద్యార్థులు అభినందించారు.

## థాంక్స్ టూ నారా లోకేష్....

### లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర,మైలవరం : పట్టణంలో పంచాయతీ సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకున్నందుకు తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,యువతీ, యువకులతో కలిసి గురువారం థాంక్స్ టూ నారా లోకేష్ అంటూ నినాదాలు చేస్తూ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి భారీ కేక్ కటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఇనుగంటి శోభన్ బాబు, లీల ప్రసాద్,లంక లితీష్, తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ఈ గూగుల్ డేటా సెంటర్ విశాఖలో కార్యకలాపాలు ఆరంభిస్తే భారతదేశంలోనే ఎఐ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందుతుందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఏకంపెనీలు రావాలన్నా, పెట్టుబడులు పెట్టాలన్నా భయపడుతుంటే, ఐటి ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ కృషితో, ఎంతో కష్టపడి కంపెనీలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీసుకొస్తున్నారని, కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి పరుగులు పెట్టిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువతి యువకులు, తెలుగు యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన డీకన్ స్ట్రక్ట్

### డెర్మటాలజిస్ట్ లతో కలిసి 'ది లాంగెస్ట్ స్కిన్‌కేర్ లైవ్ స్ట్రీమ్' చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సృష్టించిన డీకన్ స్ట్రక్ట్

విశాలాంధ్ర-విజయవాడ: హైలీ ఎఫెక్టివ్, యెట్ జెంటిల్ ఫిలాసఫీ గా ప్రముఖ చర్మ సంరక్షణ సంస్థ డీకన్‌స్ట్రక్ట్ స్కిన్‌కేర్ అధికారికంగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ టైటిల్‌ను బద్దలు కొట్టింది. ఈ మేరకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సీనియర్ అడ్జుడికేటర్ స్వాప్నిల్ దంగారికర్ చేతుల మీదుగా డీకన్‌స్ట్రక్ట్ స్కిన్‌కేర్ వ్యవస్థాపకురాలు మాలిని అడపురెడ్డి సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా మాలిని మాట్లాడుతూ 24 గంటల డెర్మథాన్ ద్వారా 'ది లాంగెస్ట్ స్కిన్‌కేర్ లైవ్‌స్ట్రీమ్' కోసం కొత్త టైటిల్ ను సెట్ చేసిందని చెప్పారు. మారథాన్ యూట్యూబ్ లైవ్ సెషన్ లో 24 మంది చర్మవ్యాధి నిపుణులు పాల్గొన్నారని, దేశవ్యాప్తంగా 30,000 మంది పాల్గొన్నారన్నారు. ఈ లాంగ్ మారథాన్ 500,000 కంటే ఎక్కువ రియల్ టైమ్ ఇంటరాక్షన్‌లను సృష్టించిందని, వీటిలో 200,000 చర్మ సంరక్షణ ప్రశ్నలు ఉన్నాయి. 10,000 మందికి ప్రత్యక్షంగా సమాధానాలు ఇవ్వబడ్డాయన్నారు. 24 గంటల ప్రత్యక్ష ప్రసారం విజయవంతంగా పూర్తయిన తర్వాత ఈ రికార్డును గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ (టీఎం) అధికారికంగా గుర్తించిందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్నటువంటి చర్మ సంరక్షణ నిపుణులు 24 గంటల పాటు, డాక్టర్ అనుప్రియ గోయెల్, డాక్టర్ నేహ సోలంకి, డాక్టర్ ఆదిత్య వాలింగ్కర్, డాక్టర్ రాధిక త్రివేది, డాక్టర్ దేవేంద్ర, డాక్టర్ రాశి సోని మరియు డాక్టర్ విదేహి వంటి వారు మొటిమలు, పిగ్మెంటేషన్, సన్ ప్రొటెక్షన్, పదార్థాలపై అవగాహన మరియు బిగినర్స్ రొటీన్ బిల్డింగ్ వంటి విస్తృత శ్రేణి చర్మ సంరక్షణ సమస్యలను పరిష్కరించారన్నారు. వీక్షకులు యూట్యూబ్ లైవ్ చాట్ ద్వారా రియల్ టైమ్ లో నిపుణులతో సంభాషించారన్నారు. "గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ టీఎం టైటిల్ కారణంగానే కాకుండా, దేశవ్యాప్తంగా తాము చూసిన అపూర్వమైన భాగస్వామ్యం కారణంగా డెర్మథాన్ ఒక అద్భుతమైన విజయంగా భావించవచ్చు అన్నారు. డెర్మటాలజిస్ట్ లు కష్టమైన స్కిన్ కేర్ ను ప్రతీ ఒక్కరికీ అర్థమయ్యేలా మరియు ఆచరణీయంగా మార్చడంలో కీలక పాత్ర పోషించారని, ఈ నిపుణులు తమకున్న పరిజ్ఞానంతో రోజువారీ సమస్యలు, వారికున్న సందేహాలను నివృత్తి చేశారన్నారు.

## హాకీ పోటీలకు పమిడిముక్కల విద్యార్థులు

విశాలాంధ్ర-పమిడిముక్కల: అండర్19 హాకీ పోటీలకు పమిడిముక్కల విద్యార్థులు ఎంపికైనట్లు ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు జి.మేరీ తెలిపారు. విజయవాడలో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన అండర్19 హాకీ పోటీలలో క్రీడాకారులు డి.సాయిశ్రీ పి.దేవిశ్రీ జి.సాయి మహలక్ష్మి వై.విజయలక్ష్మి ఏ.జిగ్నేష్ ఎస్. లక్ష్మీ నరసింహ స్వామి ఎంపికయ్యారని వీరు నవంబరులో కాకినాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి ఈ.వి.నారాయణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మొవ్వ మండలంలో ఈనుతున్న వరి

విశాలాంధ్ర, కూచిపూడి : ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన వరి పొలాలు పలుచోట్ల ఈని పాలు పోసుకునే స్థితికి వచ్చాయి బిపి టి 5204 , ఎం టి యు 1262, యం టి యు 1318 రకాలలోముంజాత నాటు వేసిన ప్రాంతాలలో ఈనాయి. మండలంలో వందలాది ఎకరాలలో ఈయనే సుగు మీద పాలు పోసుకునే స్థితిలో పలు పొలాలు ఉన్నట్లు సమాచారం.

## టీసీఎస్ ఉద్యోగాలకు విజయక్రాంతి విద్యార్థుల అర్హత

విశాలాంధ్ర-చల్లపల్లి : ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ టీసీఎస్ వారు నిర్వహించిన ఉద్యోగ అర్హత పరీక్షల్లో చల్లపల్లి విజయక్రాంతి డిగ్రీ కళాశాల విద్యార్థులు 27 మంది అర్హత సాధించినట్లు ప్రిన్సి పాల్ దుట్టా శివరామప్రసాద్ తెలిపారు. అడపా సన్విశ్రీ, బొర్రా వైష్ణవి, గొల్ల వాసవి ప్రజ్ఞ, యార్లగడ్డ హర్షిత ప్రియ, బుర్రే ఐశ్వర్యయ్య, కమతం అస్మితలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని, 21మంది విద్యార్థులు 60శాతం కంటే అధిక మార్కులు సాధించారన్నారు. ఉద్యోగ అర్హత సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపాల్ దుట్టా శివరామప్రసాద్, అధ్యాపకులు ఎంఎస్ఆర్, మత్తి సూర్యప్రసాద్, ఇన్చార్జి కె.సత్యనారాయణలు అభినందించారు.

## సోనీ నుంచి డబ్ల్యూహెచ్-1000ఎక్స్ఎం6 వైర్‌లెస్ నాయిస్ క్యాన్సిలింగ్ హెడ్‌ఫోన్‌లు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సోనీ ఇండియా, డబ్ల్యూహెచ్-1000ఎక్స్ఎం6 వైర్‌లెస్ నాయిస్ క్యాన్సిలింగ్ హెడ్‌ఫోన్‌లను విడుదల చేసినట్లు వెల్లడించింది. ప్రీమియం ఆడియో, వ్యక్తిగత శ్రవణ అనుభవాల కోసం నూతన ప్రమాణాలను నిర్దేశించిన అవార్డు గెలుచుకున్న 1000ఎక్స్ సిరీస్ తాజా ఎడిషన్ ఇది. 1000ఎక్స్ సిరీస్ వారసత్వంపై నిర్మించబడిన ఈ తాజా మోడల్, ప్రీమియం సౌండ్‌ను ఉత్తమ నాయిస్ క్యాన్సిలింగ్‌తో కలిపి, సంగీత ప్రియులు, ఫ్యాషన్ ప్రియులు, ప్రయాణికులు, నిపుణుల కోసం అసమానమైన ఆడియో పరిష్కారాలను సృష్టించడానికి సౌకర్యవంతమైన డిజైన్‌లో తీర్చిదిద్దబడింది. అధునాతన ప్రాసెసర్, అడాప్టివ్ మైక్రోఫోన్ సిస్టమ్ తో శక్తివంతమైనప్పటికీ, డబ్ల్యూహెచ్-1000ఎక్స్ఎం6లో నాయిస్ క్యాన్సిలింగ్ రియల్ టైమ్‌లో మెరుగుపరచబడింది.

## గ్లోబల్ బ్రాండ్స్‌లో శాంసంగ్ ఎలక్ట్రానిక్స్‌కు 5వ ర్యాంక్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): గ్లోబల్ బ్రాండ్ కన్సల్టెన్సీఇంటర్‌బ్రాండ్ ప్రకటించిన 'బెస్ట్ గ్లోబల్ బ్రాండ్స్' జాబితాలో తమకు 5వ ర్యాంక్ లభించినట్లు శాంసంగ్ వెల్లడించింది. వరుసగా ఆరో ఏడాది కూడా ఇదే స్థానాన్ని నిలబెట్టుకోవడం గమనార్హం. ఈ సంవత్సరం జాబితాలో, శాంసంగ్ 90.5 బిలియన్ డాలర్ల బ్రాండ్ విలువను నమోదు చేసింది. 2020 నుండి ప్రపంచ టాప్-5లో స్థానం నిలబెట్టుకున్న ఏకైక ఆసియా కంపెనీగా శాంసంగ్ తన స్థానాన్ని పదిలం చేసుకుంది. ఇంటర్‌బ్రాండ్ ప్రకారం, శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ సానుకూల మూల్యాంకనానికి కంపెనీ అన్ని వ్యాపార విభాగాల్లో ఏఐ పోటీతత్వాన్ని బలోపేతం చేసుకోవడం, ఉత్పత్తుల మధ్య ఏకీకరణ ద్వారా వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరచడం, ఏఐ సంబంధిత సెమీకండక్టర్లపై ప్రత్యేకంగా పెట్టుబడులు పెట్టడం. వినియోగదారు కేంద్రీకృత బ్రాండ్ వ్యూహాన్ని అమలు చేయడం వంటి అంశాలు దోహదపడ్డాయి.

## క్విక్ కామర్స్‌తో చివరి నిమిషంలో సులభమైన గిఫ్ట్స్, హోస్టింగ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఇల్లు శుభ్రం చేసుకోవడం, ఇన్బాక్స్ క్లియర్ చేసుకోవడం, గెట్-టుగెదర్‌లు ప్లాన్ చేయడం, కుటుంబాన్ని హోస్ట్ చేయడం.. ఇలా దీపావళికి ముందు రోజులు చాలా బిజీగా ఉంటాయి. ఈ హడావిడి మధ్య, క్విక్ కామర్స్ పెద్ద తోడ్పాటునందిస్తూ, దీపావళి వేడుకలను మరింత సులభంగా, ఒత్తిడి లేకుండా మారుస్తోంది. ట్రైన్ ఎక్కే ముందు కొనే ఆఖరి నిమిషం గిఫ్ట్ అయినా, అనుకోకుండా వచ్చిన అతిథుల కోసం స్వీట్ అయినా... ఇక్కడ కొన్ని ఆలోచనాత్మకమైన, పండుగ వాతావరణాన్ని పెంచే ఎంపికలు ఉన్నాయి. ఇవన్నీ కేవలం నిమిషాల్లో అందుబాటులో ఉంటాయి. ఖచ్చితంగా ఆనందాన్ని పంచుతాయి. కాబట్టి, ఈ పండుగ సీజన్‌లో, మీ చివరి నిమిషాన్ని సరైన సమయంగా మార్చుకోండి. క్విక్ కామర్స్ సహాయంతో మీరు కేవలం ఒక బహుమతితో కాకుండా, మరింత ఆనందాన్ని, దీపావళి స్ఫూర్తిని కూడా తీసుకువస్తారు.

# అన్న పెట్టె క్రీడలకు న్యాయం చేయాలి : శాప్ డైరెక్టర్ పేరం రవీంద్రనాథ్

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట ): అన్నం పెట్టె క్రీడలకు వ్యాయామ విద్య ఉపాధ్యాయులు శాయ శక్తులను కృషి చేసి న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ సభ్యులు పేరం రవీంద్రనాథ్ కోరారు. ఆంధ్రప్రదేశ్ ఖో ఖో సంఘం ఆధ్వర్యంలో కృష్ణా జిల్లా గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సౌత్ జోన్ రాష్ట్ర మహిళా ఖో ఖో జట్టు శిక్షణా కార్యక్రమం ప్రారంభించేందుకు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఖో ఖో సంఘం అధ్యక్షులు టి.యస్. ఆర్.కే ప్రసాద్అధ్యక్షత వహించారు. రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో క్రీడలకు పెద్ద పీట వేస్తుందని తెలిపారు.

స్పోర్ట్స్ కోటా 3 శాతం పెంచి ఉత్తమ క్రీడాకారులుగా రాణించిన వారిలో డైరెక్టుగా ఉద్యోగాలలో చేరే అవకాశం ఏ ప్రభుత్వం చేయలేదని అన్నారు. అలాగే క్రీడలలో ప్రతిభ కనబరిచిన వారికి అత్యధిక క్రీడా పురస్కారాలు అందించిన ఘనత ప్రస్తుత ప్రభుత్వానిదని చెప్పారు.రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు అందించే క్రీడా పరికరాలు ఎక్కడ రాజీ పడకుండా లోకేష్ పర్యవేక్షణలో పూర్తి నాణ్యత గల వస్తువులను త్వరలో అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఖో ఖో బాలికల జట్టు అకుంటిత దీక్షతో సాధన చేసి సౌత్ జోన్ పోటీలలో పతకం తిరిగి రావాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.

గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఏ. సునీల మాట్లాడుతూ తమ పాఠశాల క్రీడా ప్రాంగణం ఎందరో జాతీయ స్థాయి క్రీడాకారులకు ఉపయోగ పడుతున్నందుకు ఆనందంగా ఉందన్నారు. క్రీడల ప్రోత్సాహానికి తన వంతు సహకారం అందిస్తామని తెలిపారు. గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ధనియాల నాగరాజు మాట్లాడుతూ క్రీడలకు పుట్టినిల్లు అయినా వందేళ్ల పైబడిన తమ పాఠశాల క్రీడా ప్రాంగణం అభివృద్ధి కి క్రీడా ప్రాధికార సంస్థ ద్వారా సహకారం అందించాలని కోరారు. జడ్. పి కో ఆప్షన్ సభ్యులు యం. గౌసాని మాట్లాడుతూ గన్నవరం క్రీడా ప్రాంగణం అభివృద్ధికి సహకారం అందిస్తామన్నారు.

టి. యస్. ఆర్.కే ప్రసాద్ మాట్లాడుతూ ఎందరో మహానుభావులతో ఈ పాఠశాలకు అనుబంధం ఉన్నదని అందుకే ఈ పాఠశాల లో నిత్యం క్రీడల జరిగేందుకు కృషి చేస్తున్నామని శాప్ సహకారం అందించాలన్నారు.తన పరిధి లో ఎంత వరకు అవకాశం ఉంటే అంత వరకు గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తానని రవీంద్ర తెలిపారు. వ్యాయామ విద్య ఉపాధ్యాయులు రవీంద్రను దుస్సాలువా, పూల దండలతో సత్కరించారు. కాగా రవీంద్ర ఖో ఖో క్రీడ ఆడి శిక్షణా కార్యక్రమం ప్రారంభించారు.

# చిన్నారుల్లో ఉబకాయాన్ని నివారించాలి

## ఘనంగా ముగిసిన 8వ రాష్ట్రీయ పోషణ మహోత్సవాలు

విశాలాంధ్ర, ఉయ్యూరు : చిన్నారుల్లో ఉబకాయాన్ని నిర్మూలించేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ బేబీ సరోజిని సూచించారు. ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ్ మాస ఉత్సవాల ముగింపు కార్యక్రమం మండలంలోని చిన్న ఓగిరాల అంగన్వాడి కేంద్రంలో గురువారం ఘనంగా ముగిసాయి. కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు చేతివేళ్ల ద్వారా శుభ్రత విధానాన్ని అవగాహన కల్పించారు. సందర్భంగా సూపర్వైజర్ బేబీ సరోజినీ మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నెలరోజులపాటు ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ్ మాస ఉత్సవాలను అన్ని అంగన్వాడీ కేంద్రాల్లోనూ ఘనంగా నిర్వహించే మన్నారు. ఈ సందర్భంగా నెలరోజులపాటు వివిధ కార్యక్రమాలను చేపట్టి లబ్ధిదారులకు ప్రజలకు ఎన్నో అంశాలపై అవగాహన కల్పించమన్నారు. ప్రతి ఒక్కరు భుజించే ఆహారంలో అనేక పోషకాలు , విటమిన్లు తప్పక ఉండాలన్నారు. ప్రస్తుత సమాజంలో చిన్నారులను సైతం అనేక ప్రాణాంతక వ్యాధులు వేధిస్తున్నాయని వీటి నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. చిన్నారుల సైతం ఉపకాయం రావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉబ కాయం ఉన్న చిన్నారులు, వ్యక్తులు ప్రాణాంతకమైన గుండె జబ్బులు, క్యాన్సర్, మధుమేహం ,రక్తపోటు వంటి వ్యాధులతో పాటు ఇతర వ్యాధులకు గురై జీవితాంతం ఇబ్బంది పడే పరిస్థితి ఉంటుందన్నారు. ఇంతటి ప్రాణాంతకమైన వ్యాధులకు కారణమైన ఉబ కాయాన్ని మొదటినుండి చిన్నారులకు దూరం చేయాలని సూచించారు. ఉబకాయ నివారణకు చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించడంతోపాటు వ్యాయామం క్రమం తప్పకుండా చేయించాలని ఆహార నియంత్రణ పాటించేలా తల్లులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఎన్ఎం లత, అంగన్వాడి కార్యకర్తలు ప్రతిభ, శాంత కుమారి, నాగలక్ష్మిఆశా కార్యకర్తలు, తల్లులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. మండలంలోని ముదునూరు అంగన్వాడి కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక వెల్నెస్ సెంటర్ సిహెచ్ఓ ప్రత్యూష పాల్గొని మాట్లాడారు. అనుకుల పరిస్థితిలో చిన్నారులు ఎప్పుడైనా స్పృహ తప్పి పడిపోయిన సందర్భంలో వెంటనే సి పి ఆర్ వైద్యం ప్రాథమిక చికిత్సగా అందించాలని సూచించారు. అనంతరం అంబులెన్స్ ద్వారా మెరుగైన వైద్య సదుపాయం కోసం ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకోవాలని అంగన్వాడీ కార్యకర్తలకు తల్లులకు అవగాహన కల్పించారు. మహిళా సంరక్షణ కార్యదర్శి నాగలక్ష్మి, సూపర్వైజర్ బేబీ సరోజిని, అంగన్వాడి కార్యకర్తలు సిహెచ్ విజయలక్ష్మి, ఝాన్సీ రాణి, చుక్కమ్మ ,డి విజయలక్ష్మి , అరుణ కుమారి తోపాటు పలువురు ఆశా కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# ఆర్గానిక్ ఇండియా అరకు ఇన్స్టంట్ కాఫీ విడుదల

విశాలాంధ్ర-విజయవాడ: టాటా ఉత్పత్తి అయిన ఆర్గానిక్ ఇండియా, ఇటీవల అరకు ఇన్స్టంట్ కాఫీని విడుదల చేసింది. ప్రీమియం 100శాతం అరబికా కాఫీతో తయారు చేయబడిన సర్టిఫైడ్ ఆర్గానిక్ కాఫీ మిశ్రమని టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, ప్యాకేజ్ బేవరేజెస్, ఇండియా, దక్షిణాసియా అధ్యక్షుడు పునీత్ దాస్ అని అన్నారు. అరకు లోయలో ఎత్తైన ప్రాంతాలు అంటే సుమారు 3000 అడుగుల ఎత్తులో పెరిగిన ఈ ఉత్పత్తి దాని విభిన్న మూలం నుండి దాని ప్రత్యేక గుర్తింపును పొందింది. ఇది స్థానిక గిరిజన రైతులకు వారి గొప్ప వ్యవసాయ వారసత్వాన్ని ప్రోత్సహించడమే కాకుండా సంరక్షించడం ద్వారా ప్రయోజనం చేకూరుస్తుందని ఈ ఉత్పత్తి 50 గ్రాముల ధర రూ.500. ఆర్గానిక్ ఇండియా వెబ్సైట్, అమెజాన్, ఆర్గానిక్ ఇండియా స్టోర్లతో సహా వివిధ ఇ-కామర్స్ ప్లాట్ఫామ్లలో అందుబాటులో ఉంది.

# కలెక్టర్‌ను కలిసిన సబ్కా కృష్ణా కాంట్రాక్టర్లు

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : జిల్లాలో కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం సబ్కా కృష్ణ తరఫున ఎన్టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మి షా కు రిప్రజెంటేషన్ ఇచ్చినట్లు సబ్కా కృష్ణ జిల్లా ప్రతినిధులు తెలిపారు. కాంట్రాక్టర్ల బిల్లులు అప్లోడ్ మరియు పేమెంట్స్ పై ఫస్ట్ ఇన్ ఫస్ట్ అవుట్ పాటించేలా జిల్లా లో ఉన్న ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్స్ కు ఆదేశాలు ఇవ్వాలని కోరామన్నారు. బడ్జెట్ కేటాయింపులు లేని వాటికి తక్షణమే కేటాయింపులు జరిగేలా చూడాలన్నారు. జిల్లా లో ఉన్న అన్ని ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్స్ అధికారులు, సబ్కా కృష్ణ కమిటీతో జాయింట్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయడం ద్వారా సాంకేతిక సమస్యలను పరిష్కరించాలన్నారు. డిస్ట్రిక్ట్ మైనింగ్ ఫండ్ (గ్రాంట్స్) క్రింద చేసిన పనుల తాలూకు బకాయిలను విడుదల చేయాలన్నారు. సబ్కా స్టేట్ కమిటీ కో ఆర్డినేటర్ కూచిపూడి శివకుమార్,ట్రెజరర్ అప్పారావు, డిప్యూటీ కో ఆర్డినేటర్ కూచి పూడి శ్రీనివాసరావు, సబ్కా క్రిష్ణ ప్రెసిడెంట్ మండవ సాయి, సెక్రటరీ రవి కిరణ్, ట్రెజరర్ వెంకటేశ్వర రాజు,రవిశ్రీ బాబు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్గానిక్ ఇండియా అరకు ఇన్స్టంట్ కాఫీ విడుదల

విశాలాంధ్ర- విజయవాడ : టాటా ఉత్పత్తి అయిన ఆర్గానిక్ ఇండియా, ఇటీవల అరకు ఇన్స్టంట్ కాఫీని విడుదల చేసింది. ప్రీమియం 100% అరబికా కాఫీతో తయారు చేయబడిన సర్టిఫైడ్ ఆర్గానిక్ కాఫీ మిశ్రమం ఇది. అత్యంత సహజమైన అరకు వ్యాలీ భూముల నుండి తీసుకోబడిన ఈ ఉత్పత్తి నైతి కంగా సాగు చేసిన సేంద్రీయ పదార్థాల వేడుక. పర్యావరణం, స్థానిక సమాజాలసాధికారత పట్ల బ్రాండ్ అచంచలమైన నిబద్ధతకు ఈ ఆవిష్కరణ ఒక నిదర్శనం. నిబద్ధతతో రూపొం దిన ఈ ఇన్స్టంట్ కాఫీ కేవలం పానీయం కంటే ఎక్కువ – ఇది ప్రతి కప్పులో కలిపిన స్వచ్ఛత, స్థిరత్వం, సంస్కృతి మిశ్ర మం. ఆర్గానిక్ ఇండియా అరకు కాఫీ 100% ప్రీమియం అర బికా బీన్స్‌తో తయారు చేయబడింది. ఇది రుచికరమైన ఫ్రూటీ, చాక్లెట్ నోట్‌తో గొప్ప, మృదువైన సువాసనను అందిస్తుంది. అరకు లోయలో ఎత్తైన ప్రాంతాలు అంటే సుమారు 3000 అడుగుల ఎత్తులో పెరిగిన ఈ ఉత్పత్తి దాని విభిన్న మూలం నుండి దాని ప్రత్యేక గుర్తింపును పొందింది. ఈ ప్రాంతం సార వంతమైన నేల, చల్లని వాతావరణం, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు ప్రకృతి, కాఫీ రెండింటినీ ఆరాధించే వారికి దీనిని ఒక ప్రత్యేకమైన ఎంపికగా చేస్తాయి. అరకు లోయ నుండి కాఫీని సేకరించడం ద్వారా, బ్రాండ్ ఉత్పత్తినిపెంచుతోంది. ఇది స్థానిక గిరిజన రైతులకు వారి గొప్ప వ్యవసాయ వారస త్వాన్ని ప్రోత్సహించడమే కాకుండా సంరక్షించడం ద్వారా ప్రయోజనం చేకూరుస్తుందని టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, ప్యాకేజ్ బేవరేజెస్, ఇండియా, దక్షిణాసియా అధ్యక్షుడు పునీత్ దాస్ అని అన్నారు. ఈ ఉత్పత్తి 50 గ్రాముల ధర రూ. 500. ఆర్గానిక్ ఇండియా వెబ్సైట్, అమెజాన్, ఆర్గానిక్ ఇండియా స్టోర్లతో సహా వివిధ ఇ-కామర్స్ ప్లాట్ఫామ్‌లలో అందుబాటులో ఉంది.